www.epaper.asthramdaily.com
RNI : TGTEL/25/A1872

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | శుక్రవారం,సెప్టెంబర్18,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:198 | పేజీలు: 8 | వెల: రూ.5/-

## చెల్లెలి చావుకు ప్రతీకారం

యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో ప్రధాన నిందితుడైన ఆమె భర్త చిత్తరి హరిబాబు (26)ను తానే చంపానంటూ వైష్ణవి సోదరుడు సంతోష్ ఓ సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. నిజామాబాద్‌లో గురువారం పట్టపగలు నడిరోడ్డుపై దుండగులు హరిబాబును కిరాతకంగా నరికి చంపారు. ఈ హత్య జరిగిన కొన్ని గంటల్లోనే సంతోష్ ఈ వీడియోను విడుదల చేస్తూ పోలీసులకు లొంగిపోతున్నట్టు ప్రకటించాడు. వైష్ణవి హత్యకేసులో గత కొంతకాలంగా బెయిల్‌పై బయట ఉన్న హరిబాబు, తన తల్లితో కలిసి నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. రాజరాజేంద్ర చౌరస్తాలో మొక్కజొన్న కంకులు అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం, దాహం వేయడంతో పక్కనే ఉన్న చాట్‌బండి వద్దకు నీళ్ల కోసం వెళ్లాడు.అదే సమయంలో కారులో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు అతడిపై దాడి చేశారు. ఒక వ్యక్తి కారులో నుంచి దిగి, పదునైన ఆయుధంతో హరిబాబు తలపై విచక్షణారహితంగా నరికాడు.



## మహనీయుల పోరాటాలు
# కొత్త తరానికి స్ఫూర్తి

### భూభాగాలు కలుపుకుంటే సమైక్యత నిలవదు.. సమాన అవకాశాలు కల్పించాలి

- భారత్‌ను ఏకంచేయడంలో కీలకపాత్ర..
- తెలంగాణ విమోచన దినోత్సవంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- పాల్గొన్న గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, గజేంద్ర సింగ్ షెకావత్, బండి సంజయ్
- వేలాది మంది చావులకు కారణం ఎవరు?: కేంద్రమంత్రి బండి సంజయ్
- హైదరాబాద్ మధ్య విడదీయరాని బంధం: కేంద్రమంత్రి గజేంద్ర సింగ్

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

భారత్‌కు స్వాతంత్ర్యం రావడం లో మహాత్మా గాంధీనేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎంత కీలక పాత్ర పోషిం చారో.. దేశాన్ని ముక్కలు కాకుండా కాపాడటంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అంతే కీలకపాత్ర పోషించారని ఉపరా ష్ట్ర పతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తి గా నిలుస్తాయని తెలిపారు. భూభా గాన్ని కలుపుకొన్నంత మాత్రాన దేశ సమైక్యత నిలవదని, దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమాన హక్కులు, సమాన గౌర వం కల్పిస్తేనే సమైక్యత బల పడుతుందన్నారు'వేర్వేరు భాషలు, వేర్వేరు దేవుళ్లను పూజించినా.. వేర్వేరు అభిప్రా యాలు ఉన్నా.. కూడా అందరినీ మన రా జ్యాంగం ఒక్కటిగా చూస్తుంది. 2047 నాటి కి వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రస్తుతం ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారు' అని తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో గు రువారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తొలుత బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన ఉపరాష్ట్రపతిని రాష్ట్ర గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి బండి సంజయ్, హైదరాబాద్ ఇన్‌చార్జ్ మం త్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు ఈటల రా జేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, రఘునందన్ రావు, డా. కే లక్ష్మణ్, బీజేపీ రా ష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, పోలీసు, ఇతర ఉన్నతాధికారులతోపాటు బీ జేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పరేడ్ గ్రౌండ్ చేరుకుని అమర వీరులకు ఉప రాష్ట్ర పతి రాధా కృష్ణన్ నివాళులర్పి ంచారు.అనంతరం మా ట్లాడుతూ.. హై దరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరు పుకోవడం చాలా సంతోషంగా ఉందని, సరి గ్గా 78 సంవత్సరాల కింద 1948 సెప్టె ంబర్ 17న భారతదేశంలో చారిత్రాత్మకమైన ఘట్టం జరిగిందన్నారు. హైద రాబాద్ రా జ్యం భారతదేశంలో విలీనమైందని, ఆప రేషన్ పోలో చర్యతో ఈ అద్భుతం ఆవి ష్కృతమైందననారు.హైదరాబాద్ వి మోచనం కోసం పోరాడిన ఎంతో మంది వీరులను స్మరించుకునేందుకు, వారి వీరగాథలు భవి ష్యత్తు తరాలకు తెలియజేసేందుకు 2022 నుంచి కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో హైద రాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికా రికంగా జరుపుకొంటున్నా మన్నారు. 1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి బ్రిటిషర్ల నుంచి స్వాతంత్ర్యం వచ్చిం ది కానీ.. అనేక సంస్థానాల విషయంలో సందిగ్ధత కొన సాగిందని పేర్కొన్నారు.

**ముందు చూపుతో..**

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవతో ఆ సంస్థానాలన్నీ భారతదేశంలో విలీనమయ్యాయి. అందులో హైదరాబాద్ సంస్థా నం కూడా ఒకటన్నారు. సర్దార్ వల్లభ్ భా య్ పటేల్ ఎంతో ముందుచూపుతో ఈ బాధ్యతను భుజాన వేసుకుని, సమర్థవంతంగా నిర్వర్తించి.. వేలాది సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులను
# పూర్తిచేస్తాం

### వైభవంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



- అన్యాయాన్ని ఎదిరించడం ఈ నేల స్వభావం
- కొత్తగా 2.25 లక్షల పింఛన్లు
- త్వరలో వరంగల్ దవాఖాన ప్రారంభం
- 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేడుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాం పల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వ హించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరి ంచారు.పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపా న్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘన ంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజ లకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యూట్యూబర్ వైష్ణవి భర్త హత్య

- కొబ్బరి బొండాల కత్తితో దాడి చేసి చంపిన వ్యక్తి
- భార్య వైష్ణవి హత్య కేసులో హరిబాబు గతంలో నిందితుడు
- ఈ దాడిలో ముగ్గురు పాల్గొన్నట్లు ప్రాథమికంగా గుర్తింపు



## సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచండి



- పోలీస్ స్టేషన్‌లో తమపై దాడికి యత్నించారని కేటీఆర్ సిబ్బంది ఆరోపణ
- తదుపరి విచారణకు హాజరైనప్పుడు వారికి రక్షణ కల్పించాలని కోర్టు ఆదేశం

## డోర్నకల్ ఎమ్మెల్యే కారులో మంటలు



- డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ కారులో చెలరేగిన మంటలు
- ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ఎమ్మెల్యే

## పుట్టుక నుంచి తమ ఆస్తులపై
# విచారణకు సిద్ధం

### కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందనడంపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటు ంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి న ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడె ంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆ ర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందం టూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని,



ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. గురువారం హై దరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహిం చిన మీడియా సమావేశంలో కేటీఆర్ మా ట్లాడారు.కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు..




- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల
- మహబూబ్‌నగర్, వరంగల్ నియోజకవర్గాలకు ఎన్నికల ప్రక్రియ
- సెప్టెంబర్ 20 నుంచి నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ

## కీసర పోలీస్ స్టేషన్‌లో లంచం బాగోతం

- రూ.5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కీసర సీఐ, ఎస్ఐ
- స్టేషన్ బెయిల్ కోసం లంచం డిమాండ్ చేసిన పోలీసులు
- ఏసీబీ వలకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన సబ్-ఇన్‌స్పెక్టర్



## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు

- తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి
- రజాకార్ల ఘోరాలను గత పాలకులు తొక్కిపెట్టారని మండిపాటు



# చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు

మొదటి పేజీ తరువాయి

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "నిజాం నిజంగానే మంచివాడైతే తెలంగాణ విమోచన కోసం సాయుధ పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చింది? 'ఆపరేషన్ పోలో' ఎందుకు చేపట్టాల్సి వచ్చింది?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే కారులో మంటలు.

మొదటి పేజీ తరువాయి

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్ర నాయక్‌కు పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడగా, ఆయన కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో చింతపల్లి వద్దకు రాగానే ఆయన కారులో నుంచి పొగలు రావడం మొదలైంది. కారులో ఉన్న పవర్ బ్యాంక్ పేలడంతో కేబిన్‌లో మంటలు వేగంగా వ్యాపించాయి.వెంటనే అప్రమత్తమైన ఎమ్మెల్యే, సిబ్బంది కారును నిలిపివేసి కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్ మాత్రం స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే మరో వాహనంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయలుదేరి వెళ్లారు. తమ నాయకుడి కారులో మంటలు చెలరేగాయన్న వార్త తెలియడంతో నియోజకవర్గ ప్రజలు, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, ఆయన సురక్షితంగా ఉన్నారని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు




మొదటి పేజీ తరువాయి

తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు.ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

# కీసర పోలీస్ స్టేషన్‌లో లంచం బాగోతం..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఇద్దరు పోలీసు అధికారులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి చిక్కారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటన జరిగింది. రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేసి, స్వీకరించిన కేసులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్/ఎస్‌హెచ్‌ఓ అర్కపల్లి ఆంజనేయులు, సబ్-ఇన్‌స్పెక్టర్ ద్యాప జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు.ఒక కేసులో స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో పాటు బాధితుడిని, అతని స్నేహితుడిని ఇకపై వేధించకుండా ఉండేందుకు ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తమ ప్రకటనలో వెల్లడించింది. పోలీసుల వేధింపులు ఎక్కువవడంతో బాధితుడు నేరుగా ఏసీబీని ఆశ్రయించాడు. ముందుగా రూ.10 లక్షలు డిమాండ్ చేసిన పోలీసులు, చివరికి రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. బాధితుడితో గత కొన్ని రోజులుగా నిందితులు బిర్యానీలు, కూల్ డ్రింకులు తెప్పించుకుని వేధించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు

# మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తి

మొదటి పేజీ తరువాయి

**నక్సలిజం నిర్మూలనలో..**

1947 మధ్యకాలంలో భారతదేశ నిర్మాణంలో కేంద్ర బలగాలు ఎంతో కృషి చేశాయని, నక్సల్ రహిత భారత్‌గా, ప్రతి రాష్ట్రం ప్రశాంతంగా శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఉండాలన్నది ప్రధానమం త్రి నరేంద్రమోదీ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా నక్సలిజం నిర్మూలనలో కూడా ఈ బలగాలు ఎంతో కీలక పాత్ర పోషించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యం లో, ఆయన పర్యవేక్షణలో వామపక్ష తీవ్రవాదమైన నక్సలిజం దేశంలో అంతమైంద న్నారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్ నక్సలిజం పూర్తిగా కనుమరుగైన తర్వాత ఎంతో అభివృద్ధి జరుగుతోందన్నారు.దీంతో రాష్ట్రంలోని యువ తకు ఎన్నో ఉపాధి అవకాశాలు వస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ స్వాతం త్ర్యం కోసం ఎంతో మంది విద్యార్థులు, ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేశారని, రాంజీ గోండు, కుమ్రం భీం, తుర్రేబాజ్ ఖాన్ వంటి ఎందరో గొప్ప వారి త్యాగాల వల్లే తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. హైదరాబాద్ సంస్థానం భా రతదేశంలో విలీనం అయ్యేందుకు నిజాం పాలనలోని రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరులందరికీ, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్‌కు శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు.

**వేలాది మంది చావులకు కారణం ఎవరు?: కేంద్రమంత్రి బండి సంజయ్**

కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ నిజాంను పొగిడే నాయకులారా.. వీర బైరాన్ పల్లి, పరకాల, గుండ్రాంపల్లి, నిర్మల్ వెయ్యి ఊడల మర్రిలో వేలాది మంది చావులకు కారణం ఎవరో ఆలోచించాలని ఫైరయ్యారు. నిజాంను పొగిడే నాయకుల డీఎన్ఏ టెస్ట్ చేయాలని, అసలు వాళ్లు ఈ దేశ పౌరులేనా? లేక విదేశీ డీఎన్ఏ ఉందా? అన్నారు. తెలంగాణ ప్రజలకు నాలుగు పండుగలు ఒకేసారి వచ్చాయని, గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, విశ్వకర్మ జయంతి, నరేంద్రమోదీ బర్త్ డే,



తెలంగాణ విమోచన దినోత్సవమన్నారు.దేశమంతా 1947లో స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు ఏడాది ఆలస్యంగా వచ్చిందన్నారు. సర్దార్ పటేల్ సంకల్పంతో తెలంగాణకు విమోచనం కలిగిందన్నారు. తెలంగాణ ప్రజల ధన, మాన ప్రాణాలను దోచుకుని రక్తాన్ని కళ్ల జూసిన నిజాంను గొప్పవాడిగా చిత్రీకరిస్తూ అసెంబ్లీలో మాట్లాడటం సిగ్గు చేటన్నారు. తెలంగాణ పోరాట చరిత్రను తెరగమరుగు చేసే కుట్రను బద్దలు కొట్టడానికే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మోదీ ఆధ్వర్యంలో కేంద్రం అధికారికంగా నిర్వహిస్తుందని చెప్పారు.తెలంగాణ మలిదశ ఉద్యమ ఫలితంగా సొంత రాష్ట్రం సాధించుకున్నామని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని, 12 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా నిధులను ఖర్చుచేసిన చరిత్ర మోదీదే అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు అభివృద్ధిని విస్మరించి అవినీతికి పాల్పడుతూ ఒకరిపై ఒకరు ఆరోపణలకు పరిమితమవుతున్నారని విమర్శించారు. అవినీతిమయ సర్కార్ కావాలా? అవినీతి రహిత పాలన కావాలా? ఆలోచించాలని, తెలంగాణ చరిత్రను తెరమరుగు చేసే పాలన కావాలా? తెలంగాణ చరిత్రను భావితరాలకు తెలియజేసే పాలన కావాలా అన్నారు. అవినీతిరహిత పాలన చేస్తున్న మోదీకి ప్రతి ఒక్క తెలంగాణ పౌరుడు మద్దతివ్వాలని కోరారు.

**హైదరాబాద్ మధ్య విడదీయరాని బంధం: కేంద్రమంత్రి గజేంద్ర సింగ్**

హైదరాబా ద్ మధ్య విడదీయరాని బంధముం దని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తెలిపారు. తెలంగాణ నేల గొప్ప పోరాట గడ్డని, ఇక్కడ ఎందరో వీరులు త్యాగాలు చేసి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి కల్పించుకున్నారని చెప్పారు. తాను జోధ్‌పూర్ ప్రతినిధిగా ఇక్కడికి వచ్చానని, ఇక్కడ నిజాంకు వ్యతిరేకంగా అనేకమంధి యోధులు పోరాంటం చేరన్నారు. స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం పోరాటం చేసి తెలంగాణను భారత్‌లో కలిపేందుకు కృషి చేశారన్నారు. అప్పట్లో నిజాంకు వ్యతిరేకంగా ఎంతోమంది వీరులు పోరాటం చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యమయ్యేలా సంకల్పించాలన్నారు

**నిజాం అంత మంచోడైతే కుమ్రం భీమ్, చాకలి ఐలమ్మ ఎందుకు తిరగబడ్డారు?:**

**అసెంబ్లీ సాక్షిగా నిజాంను కీర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్**

నిజాం మంచివాడంటూ, అద్భుతమైన పాలన అందించాడని కొనియాడుతున్న పాలకులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. నిజాం పాలన అంత గొప్పదైతే.. వందేమాతరం రామచంద్రరావు, భాగ్యరెడ్డి వర్మ, కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది మహానుభావులు ని జాం అణచివేతకు వ్యతిరేకంగా ఎందుకు పోరాడాల్సి వచ్చింది?, గ్రామీణ ప్రాంతా ల్లో ప్రజలు రజాకార్ల కిరాతకాల నుండి రక్షణ కోసం తమ గ్రామాల్లో బురుజులు ఎందుకు కట్టుకోవాల్సి వచ్చింది? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.స్వతంత్ర భారతంలో భారత సైన్యం నిజాంపై ట్యాం కర్లతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎందు కు వచ్చింది?, ఈ చారిత్రక సత్యాలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ని జాం నిరంకుశ పాలనకు, రజాకార్ల కిరాతక మారణకాండకు వ్యతిరేకంగా పోరాడిన అమరులకు, స్వాతంత్ర్య సమరయోధులకు ఈ వేదికగా ఆయన ఘన నివాళులు అర్పించారు.

# పుట్టుక నుంచి తమ ఆస్తులపై విచారణకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు.కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.

# సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం

మొదటి పేజీ తరువాయి

**ప్రపంచంతోనే పోటీ..**

ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వానికి లొంగిపోయారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైందని, రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకుందని గుర్తుచేశారు. నిజాం నవాబ్‌తో హైదరాబాద్‌కు ప్ర పంచస్థాయి గుర్తింపు దక్కిందన్నారు. తెలంగాణ ఇప్పుడు పొరుగు రాష్ట్రాలతో కాదు, ప్రపంచంతో పోటీ పడుతున్నదన్నారు.రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931కు చేరిందని, ఇది దేశ తలసరి ఆదాయం కన్నా దాదాపు 91 శాతం అధికం అని తెలిపారు. అభివృద్ధి అంకెల్లో మాత్రమే కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించాలన్నదే తమ లక్ష్యమన్నారు. "ప్రజా పాలన అంటే ప్రజల మాటకు విలువ ఇవ్వడం.. వారి సమస్యలకు పరిష్కారం చూపడం.. వారి హక్కులను కాపాడడం.. ప్రభుత్వ వనరులు అందరికీ చే రేలా చూడడం. అదే స్ఫూర్తితో ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ముందుకు సాగుతున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.రైతులకు రూ.2 లక్షల పంట రుణా లు మాఫీ చేశాం. రూ.20,616 కోట్లు విడుదల చేసి 25.35 లక్షల రైతు కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయటపడేశాం. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా రై తుల ఖాతాల్లో జమ చేశాం. సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం. వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1 లక్ష 72 వేల కోట్లు ఖర్చు చేశాం.భూ భారతి చట్టం ద్వారా భూ పరిపాలనలో సమగ్ర సంస్కరణలు తీసుకొచ్చాం. భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు ప్రారంభించాం. 5 లక్షల 94 వేల మంది రైతులకు పట్టాదార్ పాస్‌బుక్‌లు జారీ చేశాం. కృష్ణా జలాల్లో తెలంగాణకు ద క్కాల్సిన వాటా కోసం న్యాయపోరాటం చే స్తున్నాం. పాలమూరు సీతారామ ఎత్తిపోతలు, ఎస్ఎల్‌బీసీతోపాటు పెండింగ్ ప్రాజెక్టుల పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నాం' అని ఆయన తెలిపారు

**కోటీశ్వరులుగా మహిళలు..**

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని సీఎం రేవంత్ తెలిపారు. "ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంతో ఆడబిడ్డలకు రూ.12,385 కోట్ల మేర ఖర్చు ఆదా అ యింది. గృహజ్యోతి కింద 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.43 లక్షల కుటుంబాలకు రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ అం దించాం. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వా రా 1. 68 లక్ష మంది రూ. 4,709 కోట్ల స హాయం చేశాం. 4.54 లక్షల స్వయం సహాయక సంఘాలకు రూ.60,487 కోట్ల బ్యాం కు లింకేజీ, రూ. 1,900 కోట్ల వడ్డీ రాయితీ కల్పించాం. మహిళా మార్టు, పెట్రోల్ బంకు లు, ఆర్టీసీ అద్దె బస్సులతో మహిళల ఆదా యం పెంచుతున్నాం. 3.42 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం' అని చెప్పారు.

# సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచండి

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోల విచారణకు సంబంధించిన కీలకమైన సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని సైఫాబాద్ పోలీసులను తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సెప్టెంబర్ 14న వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళ్లిన సమయానికి సంబంధించిన ఫుటేజీని భద్రంగా ఉంచాలని జస్టిస్ టి. మాధవి దేవి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.సెప్టెంబర్ 7న అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న గందరగోళానికి సంబంధించి, సెప్టెంబర్ 14న కేటీఆర్ పర్సనల్ అసిస్టెంట్ కుంభా మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేశ్ మాణిక్యలను పోలీసులు విచారణకు పిలిచారు. అయితే, పోలీస్ స్టేషన్‌లో విచారణ జరుగుతున్న సమయంలో ముసుగులు ధరించిన కొందరు వ్యక్తులు తమపై ఆయుధాలతో దాడికి యత్నించారని, ఆ సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపిస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు.

# యూట్యూబర్ వైష్ణవి భర్త హత్య

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్ నగరంలో పట్టపగలే యూట్యూబర్ భర్త హత్య జరిగింది. యూట్యూబర్ వైష్ణవి భర్త చిట్టారి హరిబాబు (26)ను గుర్తుతెలియని వ్యక్తి కిరాతకంగా నరికి చంపాడు. నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్ద ఈ ఘోరం జరిగింది. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హరిబాబుపై ఓ వ్యక్తి కొబ్బరి బొండాలు నరికే కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి ప్రాణాలు తీశాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ దాడిలో ముగ్గురు నిందితులు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. మిగతా వారు కారులో ఉండగా, ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు.

# తప్పు సర్కారుదే.. 15 శాతం భారం ప్రజలదా?



- 22--ఏ నుంచి ఆస్తుల తొలగింపునకు మార్కెట్ విలువపై రుసుము యోచన
- నిజమైన ప్లాట్ యజమానులకూ లక్షల్లో భారం పడే ప్రమాదం
- ఇంకా ఖరారు కాని ఫీజు.. జీవో, మార్గదర్శకాలపై ఉత్కంఠ
- ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక తనిఖీలు తప్పనిసరి



**సామాన్యుడి అస్త్రం / హైదరాబాద్:**

ప్రభుత్వ రికార్డుల్లో జరిగిన తప్పులకు సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాలా? ఏళ్ల కిందట అనుమతి పొందిన లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్లు చేయించుకుని, ఇళ్లు నిర్మించుకున్న వారి ఆస్తులు అధికారుల నిర్లక్ష్యంతో 22--ఏ నిషేధిత జాబితాలోకి చేరితే... వాటిని తిరిగి తొలగించేందుకు కూడా ప్రజల నుంచే లక్షల రూపాయలు వసూలు చేస్తారా?తెలంగాణలో 22--ఏ నిషేధిత ఆస్తుల సమస్యకు పరిష్కారం చూపే పేరుతో ప్రభుత్వ మార్కెట్ విలువలో సుమారు 15 శాతం వరకు రుసుము విధించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు అధికార వర్గాల సమాచారం. అయితే ఈ రుసుము ఎంత ఉండాలి? ఏ రకమైన భూములకు వర్తించాలి? పొరపాటున నిషేధిత జాబితాలో చేరిన నిజమైన ప్రైవేటు ఆస్తులకు కూడా వర్తిస్తుందా? అనే అంశాలపై ఇప్పటివరకు తుది నిర్ణయం వెలువడలేదు.ప్రభుత్వం నుంచి జీవో, అధికారిక సర్క్యులర్ లేదా పూర్తిస్థాయి మార్గదర్శకాలు విడుదల కాకముందే '15 శాతం ఫీజు' అంశం చర్చనీయాంశంగా మారింది.

## 22--ఏ అంటే ఏమిటి?

రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22--ఏ ప్రకారం ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, దేవాదాయ--వక్ఫ్ ఆస్తులు, కోర్టు ఆదేశాలు లేదా దర్యాప్తు సంస్థల అటాచ్‌మెంట్‌లో ఉన్న భూములు, ఇతర చట్టపరమైన నిషేధాలకు లోబడి ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయవచ్చు.ప్రభుత్వ భూములు అక్రమంగా చేతులు మారకుండా అడ్డుకోవడమే ఈ నిబంధన ప్రధాన ఉద్దేశం. కానీ రెవెన్యూ రికార్డుల్లో సర్వే నంబర్ల విభజన జరగకపోవడం, పాత లేఅవుట్ల వివరాలు నవీకరించకపోవడం, మొత్తం పేరెంట్ సర్వే నంబరును నిషేధిత జాబితాలో చేర్చడం వంటి కారణాలతో చట్టబద్ధమైన ప్రైవేటు ప్లాట్లు కూడా 22--ఏ జాబితాలో చిక్కుకున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయి.దీంతో ఆస్తి చేతిలో ఉన్నా అమ్ముకోలేని, రిజిస్ట్రేషన్ చేయించుకోలేని, బ్యాంకు రుణం పొందలేని పరిస్థితుల్లో వేలాది కుటుంబాలు చిక్కుకున్నాయి.

## అసెంబ్లీలో 12 అంశాల పరిష్కార ప్రణాళిక

22--ఏ కారణంగా నిజమైన ఆస్తి యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఎవీణూ, +ఎవీజ, ఋజూ అనుమతులతో ఏర్పాటైన లేఅవుట్లలో పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక విధానం తీసుకొస్తామని తెలిపారు.నిజమైన పట్టా భూమి లేదా గుర్తింపు పొందిన లేఅవుట్‌లోని ఆస్తి పొరపాటున నిషేధిత జాబితాలో చేరినట్లు తేలితే రెవెన్యూ అధికారులు పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది.అధికారులు దరఖాస్తుదారుల పత్రాలతోపాటు ప్రభుత్వ రికార్డులను పరిశీలించి, ఆస్తిని 22--ఏలో కొనసాగించడానికి లేదా తొలగించడానికి గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ 'స్పీకింగ్ ఆర్డర్' ఇవ్వాల్సి ఉంటుంది. ఆర్డీవో నిర్ణయంపై అభ్యంతరం ఉంటే 60 రోజుల్లో జాయింట్ కలెక్టర్‌కు అప్పీలు, అనంతరం 90 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి రివిజన్ పిటిషన్ సమర్పించే అవకాశం కల్పిస్తామని ప్రకటించారు.

## మరి 15 శాతం ఫీజు ఎందుకు?

22--ఏ సమస్యల పరిష్కారంతోపాటు కొన్ని భూముల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్, రెవెన్యూ రికార్డుల సవరణను ఒకే విధానంలో చేపట్టే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రభుత్వ మార్కెట్ విలువలో సుమారు 15 శాతం రుసుము వసూలు చేయాలనే ప్రతిపాదన అధికారుల పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.అయితే 15 శాతం తుది రుసుము కాదని, చట్టపరమైన అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే ఫీజు నిర్మాణాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం.ఇక్కడే అసలు వివాదం మొదలవుతోంది. చట్టవిరుద్ధంగా ఏర్పాటైన లేఅవుట్‌ను క్రమబద్ధీకరించడం ఒక అంశం. ప్రభుత్వ భూమిపై ఏర్పడిన నిర్మాణాన్ని పరిశీలించడం మరో అంశం. ప్రభుత్వ అధికారుల పొరపాటు కారణంగా నిజమైన ప్రైవేటు ఆస్తి 22--ఏ జాబితాలో చేరడం పూర్తిగా వేరే అంశం.ఈ మూడు రకాల కేసులను ఒకే గాటన కట్టి అందరి నుంచి 15 శాతం రుసుము వసూలు చేస్తే అది పరిష్కారం కాకుండా ప్రజలపై కొత్త ఆర్థిక భారంగా మారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## రూ.కోటి ఆస్తికి రూ.15 లక్షల భారం!

ప్రభుత్వ మార్కెట్ విలువ రూ.కోటిగా ఉన్న ఆస్తిపై 15 శాతం రుసుము విధిస్తే యజమాని రూ.15 లక్షలు చెల్లించాల్సి వస్తుంది. రూ.2 కోట్ల విలువైన ఆస్తికి ఈ భారం రూ.30 లక్షలకు చేరుతుంది.మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్, కొండాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో భూముల ప్రభుత్వ మార్కెట్ విలువే భారీగా ఉంది. బహిరంగ మార్కెట్ ధరలు మరింత ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో చిన్న ప్లాట్‌ను 22--ఏ నుంచి తొలగించుకోవాలన్నా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు లక్షల రూపాయలు సమకూర్చాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.ఏళ్ల కిందట రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలు, బ్యాంకు రుణాలు తీసుకుని ఇళ్లు నిర్మించుకున్న వారు, వారసత్వంగా ఆస్తులు పొందిన వారు కూడా మళ్లీ భారీగా చెల్లించాలంటే అది తీవ్ర అన్యాయమే అవుతుంది.

## ప్రభుత్వ తప్పుకు ప్రజల నుంచి వసూలా?

ఒక సర్వే నంబరును సబ్ డివిజన్ చేయకపోవడం, అనుమతి పొందిన లేఅవుట్ వివరాలను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయకపోవడం, ప్రైవేటు పట్టా భూమిని ప్రభుత్వ భూమిగా చూపించడం అధికార యంత్రాంగం తప్పయితే దానిని సరిదిద్దడానికి ఆస్తి యజమాని ఎందుకు డబ్బు చెల్లించాలన్నది ప్రధాన ప్రశ్న.పత్రాల పరిశీలనలో ఆస్తి నిజమైన ప్రైవేటు పట్టా భూమేనని, గతంలోనే చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ జరిగిందని తేలితే ఎలాంటి రుసుము లేకుండా నిషేధిత జాబితా నుంచి తొలగించాలి. తప్పు చేసిన అధికారులపై బాధ్యత నిర్ణయించాలే తప్ప బాధితులపై భారం వేయకూడదని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమార్కులకు వెనుకదారి కాకూడదు

22--ఏ సమస్యకు పరిష్కారం పేరుతో ప్రభుత్వ భూములు, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు, దేవాదాయ--వక్ఫ్ ఆస్తులు, కోర్టు వివాదాల్లో ఉన్న భూములను క్రమబద్ధీకరించే ప్రయత్నం జరిగితే ప్రజా సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.ఫీజు చెల్లించినంత మాత్రాన ప్రభుత్వ భూమిపై ప్రైవేటు హక్కు ఏర్పడదు. అసలు యాజమాన్యం, పాత సేత్వార్, ఖాస్రా పహాణీలు, టిప్పన్ మ్యాపులు, సర్వే రికార్డులు, కోర్టు ఆదేశాలు, లేఅవుట్ అనుమతులు, రిజిస్ట్రేషన్ పత్రాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి.ప్రతి భూమిపై రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్, మున్సిపల్ అధికారులతో సంయుక్త తనిఖీ నిర్వహించాలి. భూమి స్థితిని జియో కోఆర్డినేట్లతో నిర్ధారించకుండా కేవలం సమర్పించిన పత్రాల ఆధారంగా 22--ఏ నుంచి తొలగిస్తే భూకబ్జాదారులకు వెనుకదారి తెరిచినట్లవుతుంది.

## ప్రభుత్వం చెప్పాల్సిన సమాధానాలివే..

- **15 శాతం రుసుము ప్రతిపాదన ఏ రకమైన భూములకు వర్తిస్తుంది?**
- **పొరపాటున 22--ఏలో చేరిన ప్రైవేటు పట్టా భూములకు మినహాయింపు ఉంటుందా?**
- **ఫీజును ఏ తేదీ నాటి ప్రభుత్వ మార్కెట్ విలువపై లెక్కిస్తారు?**
- **ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్, చెరువు భూములను ఈ పథకం నుంచి పూర్తిగా మినహాయిస్తారా?**
- **22--ఏ నుంచి తొలగించే ప్రతి ఆస్తి వివరాలను ప్రజల అభ్యంతరాల కోసం ముందుగా ప్రకటిస్తారా?**
- **తప్పుడు పత్రాలు సమర్పించిన వారితోపాటు అనుమతులు ఇచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?**
- **అధికారుల తప్పుతో నష్టపోయిన ప్రజలకు ఉచితంగా రికార్డులు సరిచేస్తారా?**

## ముందుగా రికార్డులు సరిచేయాలి

ప్రభుత్వం నిజమైన ఆస్తి యజమానులకు ఉపశమనం కల్పించాలంటే ముందుగా గ్రామాలవారీగా, సర్వే నంబర్లవారీగా 22--ఏ జాబితాను బహిర్గతం చేయాలి. ప్రైవేటు పట్టా భూములు, ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములను వేర్వేరుగా గుర్తించాలి.పొరపాటున జాబితాలో చేరిన చట్టబద్ధమైన ఆస్తులను ఎలాంటి రుసుము లేకుండా తొలగించాలి. చట్టపరంగా క్రమబద్ధీకరణకు అవకాశం ఉన్న ఇతర కేసులకు మాత్రమే స్పష్టమైన నిబంధనలతో రుసుము నిర్ణయించాలి. ప్రతి నిర్ణయానికి ముందు ప్రజా నోటీసు జారీ చేసి, అభ్యంతరాలు స్వీకరించాలి.22--ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం అవసరమే. కానీ పరిష్కారం పేరుతో ప్రభుత్వ తప్పులకు ప్రజల నుంచి ధర వసూలు చేయడం సమంజసం కాదు. నిజమైన యజమానులకు న్యాయం జరగాలి... అదే సమయంలో ప్రభుత్వ భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడాలి. ఈ రెండింటి మధ్య స్పష్టమైన చట్టపరమైన గీత గీయడమే ఇప్పుడు ప్రభుత్వం ముందున్న అసలు పరీక్ష.

# అమీన్ పూర్ రోడ్డుపై సంతకు చెక్!

- సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఎదురుగా ప్రత్యామ్నాయ స్థలం పరిశీలన
- ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు
- చిరువ్యాపారుల ఉపాధికి భంగం కలగకుండా ఏర్పాట్లు



**సామాన్యుడి అస్త్రం / అమీన్‌పూర్:**

అమీన్‌పూర్ ప్రధాన రహదారిపై వారపు సంత కారణంగా తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రతి గురు, ఆదివారాల్లో రోడ్డుకు ఇరువైపులా చిరువ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో వారపు సంతను సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేజ్--2 ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలానికి తరలించే అంశాన్ని పరిశీలిస్తున్నారు.వారపు సంత జరిగే రోజుల్లో ప్రధాన రహదారి ఇరుకుగా మారుతోంది. కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువుల దుకాణాలతోపాటు కొనుగోలుదారుల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేస్తుండటంతో ట్రాఫిక్ స్తంభిస్తోంది. సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారి స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేయవద్దని పురపాలక సిబ్బంది సూచించడంతో చిరువ్యాపారులు ఆందోళనకు గురయ్యారు. సంతపైనే ఆధారపడి కుటుంబాలను పోషిస్తున్న తమకు ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా తొలగిస్తే జీవనోపాధి దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను చిరువ్యాపారులు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడటంతోపాటు చిరువ్యాపారుల ఉపాధిని కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్థలం పరిశీలన

అమీన్‌పూర్ నుంచి నవ్య చౌరస్తాకు వెళ్లే మార్గంలో సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేజ్--2 ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వారపు సంత నిర్వహణకు అనువైన ప్రాంతంగా పరిశీలించారు. మార్కెట్‌ను అక్కడికి తరలిస్తే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడంతోపాటు వ్యాపారులు ఒకేచోట సంత నిర్వహించుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.సంబంధిత స్థలాన్ని జేసీబీలతో చదును చేయడం, రాత్రివేళ వ్యాపారులు--వినియోగదారులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడతామని తుమ్మల పాండురంగారెడ్డి హామీ ఇచ్చారు.అయితే స్థల హద్దుల నిర్ధారణ, సంబంధిత అధికారుల అనుమతి, మార్కెట్ నిర్వహణకు అధికారిక కేటాయింపు ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని వ్యాపారులు కోరుతున్నారు.

## సౌకర్యాలు కల్పించాలి

ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించడంతోనే సమస్య పూర్తిగా పరిష్కారం కాదని స్థానికులు అంటున్నారు. కొత్త మార్కెట్ ప్రదేశంలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, చెత్త సేకరణ, పార్కింగ్, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. అగ్నిమాపక, అత్యవసర వాహనాలు వెళ్లేందుకు తగిన మార్గం ఉండేలా మార్కెట్‌ను ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, దుకాణాల కోసం స్థలాలను క్రమపద్ధతిలో కేటాయిస్తే ఆక్రమణలు, వివాదాలకు అవకాశం ఉండదని పేర్కొంటున్నారు. మార్కెట్ ముగిసిన వెంటనే చెత్తను తొలగించేలా ప్రత్యేక పారిశుద్ధ్య బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## చిరువ్యాపారులకు ఊరట

గత రెండు, మూడు వారాలుగా రోడ్డుపై దుకాణాలు పెట్టవద్దని అధికారులు సూచించడంతో ఉపాధి కోల్పోతామేమోనని ఆందోళన చెందిన చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం పరిశీలన ఊరటనిచ్చింది. ట్రాఫిక్‌కు అడ్డంకి కలగకుండా వ్యాపారం చేసుకునేందుకు శాశ్వత ప్రదేశం ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్‌రెడ్డి, దశరథ్, స్థానిక నాయకులు, మార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు చెక్ పెట్టడంతోపాటు వందలాది చిరువ్యాపారుల జీవనోపాధిని కాపాడేలా ప్రత్యామ్నాయ మార్కెట్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖైరతాబాద్ గణపతికి ప్రత్యేక పూజలు చేసిన హరీశ్ రావు

- బడా గణేశ్ ను దర్శించుకున్న హరీశ్, తలసాని, కాలేరు వెంకటేశ్
- ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలన్న హరీశ్ రావు
- నిమజ్జన ఘట్టంలో అప్రమత్తంగా ఉండాలని సూచన



**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

భాగ్యనగరం నడిబొడ్డున కొలువైన ప్రపంచ ప్రసిద్ధ ఖైరతాబాద్ పంచముఖ సంకట మహాగణపతిని బీజేపీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు దర్శించుకున్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... చార్మినార్, గోల్కొండ కోటల మాదిరిగానే హైదరాబాద్ అంతర్జాతీయ బ్రాండ్ ఇమేజ్‌ను నలుదిశలా సగర్వంగా చాటడంలో ఖైరతాబాద్ వినాయకుడి ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. కేవలం పరిమాణంలోనే కాక, భక్తుల నమ్మకంలోనూ ఇది 'బడియా గణేశ్'గా నిలిచిందని అభివర్ణించారు. ఈ ఏడాది 69 అడుగుల భారీ ఎత్తులో పూర్తిగా మట్టితో రూపుదిద్దుకున్న పంచముఖ సంకట మహాగణపతిని ప్రతిష్ఠించి ఉత్సవ కమిటీ పర్యావరణ పరిరక్షణకు గొప్ప సందేశమిచ్చిందని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణానికి ముప్పు లేని మట్టి వినాయకులనే పూజించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చా రు.మరోవైపు ఉత్సవాలను ఎంత వైభవంగా నిర్వహిస్తున్నామో, నిమజ్జన ఘట్టంలోనూ అంతే అప్రమత్తత అవసరమని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పటాన్‌చెరు పరిధిలో నిమజ్జనం సమయంలో చోటుచేసుకున్న విషాదకర సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ముందస్తుగా ప్రభుత్వ యంత్రాంగం, ఉత్సవ సమితులు సమన్వయంతో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరుకున్నారు.

# వారణాసిలో చంద్రబాబు ప్రసంగానికి జేజేలు...

**దేశ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీకి అండగా నిలవాలని పిలుపునిచ్చిన చంద్రబాబు**

**ఎఖూ మంత్రంతో భారత్ అభివృద్ధి ప్రస్థానం అన్‌స్టాపబుల్ అని వ్యాఖ్య**

**అయోధ్యలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని యూపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**చంద్రబాబు ప్రసంగానికి వారణాసిలో విశేష స్పందన, చప్పట్లతో మార్మోగిన సభా ప్రాంగణం**

**ప్రధానిగా మోదీ 25 ఏళ్ల ప్రస్థానం సందర్భంగా వారణాసిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం**



**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

"ప్రధాని నరేంద్ర మోదీ సరైన సమయంలో సరైన నాయకుడు (రైట్ టైమ్.. రైట్ లీడర్). ఆయన నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, కేవలం దేశ ప్రయోజనాల కోసం ప్రధాని మోదీకి మనమందరం అండగా నిలవాలి. ఎన్డీయే ఐక్యతే ఈ దేశానికి బలం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల పాలనా ప్రస్థానం, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'వారణాసి-వాద్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ సాధిస్తున్న ప్రగతిని, సంక్షేమం నుంచి సాంకేతికత వరకు చోటుచేసుకున్న విప్లవాత్మక మార్పులను సమగ్రంగా వివరించారు.

**ఎఖూ మంత్రంతో అభివృద్ధి**

కాశీ క్షేత్రం ప్రధాని మోదీకి కర్మభూమి అని, ఇక్కడి ప్రజలు కేవలం తమ ఎంపీని మాత్రమే కాక, దేశానికి ఓ గొప్ప నాయకుడిని అందించారని చంద్రబాబు అన్నారు. "ఎఖూ (వాద్‌నగర్, కాశీ, సెప్టెంబర్) అనేది నేటి భారత అభివృద్ధి మంత్రం. ప్రధాని మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందుతున్నాయి. జల్ జీవన్ మిషన్, అమృత్ వంటి పథకాలతో 4 కోట్ల ఇళ్లకు తాగునీటి సౌకర్యం కలిగింది. పీఎం కిసాన్ పథకం ద్వారా 11 కోట్ల మంది రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు అందుతోంది," అని వివరించారు. కరోనా మహమ్మారి సమయంలో 200 కోట్ల వ్యాక్సిన్ డోసులు ఉత్పత్తి చేయించి, 140 కోట్ల మంది ప్రజలను కాపాడటమే కాకుండా, 101 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందించి మోదీ మానవత్వాన్ని చాటారని కొనియాడారు.

**టెక్నాలజీ నుంచి జాతీయ భద్రత వరకు**

ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి విధానాలతో ఒకప్పుడు రక్షణ పరికరాలు దిగుమతి చేసుకునే భారత్, ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి చేరిందని చంద్రబాబు తెలిపారు. "టెక్నాలజీని పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీ. స్పేస్, డ్రోన్, క్వాంటం, సెమీ కండక్టర్ టెక్నాలజీలతో యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నారు. ఆయన దూరదృష్టితో దేశంలో 2.20 లక్షల స్టార్టప్‌లు ఏర్పాటయ్యాయి. యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారు," అని అన్నారు. మహిళా సాధికారతకు 'భేటీ బచావో-భేటీ పడావో', 'లఖ్‌పతి దీదీ' వంటి పథకాలతో పాటు, చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించే 'నారీ శక్తి అధినియమ్' ఒక గేమ్ ఛేంజర్ కాబోతోందని అభిప్రాయపడ్డారు.దేశ భద్రత విషయంలో మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ, "ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని దాదాపు అంతమొందించారు. దానికి నేనూ ఒక బాధితుడినే. నక్సలైట్లు నన్ను టార్గెట్ చేశారు. కానీ మోదీ పాలనలో దేశం సురక్షితంగా ఉంది" అని చంద్రబాబు గుర్తుచేశారు.

**భవిష్యత్ ప్రణాళికలు, అయోధ్యలో శ్రీవారి ఆలయం**

దేశంలో నదుల అనుసంధానం కేవలం ప్రధాని మోదీతోనే సాధ్యమవుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "బ్రహ్మపుత్ర, గంగ, మహానది, గోదావరి, కావేరి నదులను అనుసంధానిస్తే భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్ అవుతుంది," అని ఆయన అన్నారు. శతాబ్దాల కల అయిన అయోధ్య రామమందిర నిర్మాణాన్ని మోదీ నిజం చేశారని ప్రశంసించారు. ఈ సందర్భంగా, "త్రేతాయుగ దైవమైన శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో, కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని భావిస్తున్నాం. ఇందుకు 10 ఎకరాల భూమి కేటాయించాలి" అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను వేదికపైనే కోరారు.

**ప్రసంగానికి విశేష స్పందన**

'ఆజ్ మే కాశీకే పవిత్ర ధర్తీ పర్ ఖడా హూ' అంటూ హిందీలో ప్రసంగాన్ని ప్రారంభించిన చంద్రబాబు, సభికులను తన ప్రసంగంలో భాగస్వాములను చేస్తూ ముందుకు సాగారు. 'దేశ్ బదల్ రహా హై, దేశ్ ఆగే బఢ్ రహా హై' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలకు సభికుల నుంచి పెద్ద ఎత్తున చప్పట్లు, హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. చంద్రబాబు ప్రసంగం ముగిశాక రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేకంగా స్పందిస్తూ, "చంద్రబాబు చాలా అద్భుతంగా మాట్లాడారు.. వెరీ వెల్.. వెరీ వెల్" అని ప్రశంసించి, ఆయనకు అభినందనగా చప్పట్లు కొట్టాలని సభికులను కోరారు. దీంతో రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ మొత్తం కరతాళ ధ్వనులతో మార్మోగింది. కార్యక్రమానికి ముందు చంద్రబాబు, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి కాశీ విశ్వనాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 'సేవా సంకల్ప్ యాత్ర'ను జెండా ఊపి ప్రారంభించారు.

# ఏపీలో కొలువుల జాతర: ఎస్సై, కానిస్టేబుల్ సహా 2,050 పోస్టుల భర్తీకి ప్రకటన



**ఎస్సై, కానిస్టేబుల్, ఫైర్‌మెన్, జైలు వార్డర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల**

**ఆన్‌లైన్‌లో దరఖాస్తులు, తేదీలను త్వరలో ప్రకటించనున్న బోర్డు**

**కానిస్టేబుల్ పోస్టులు తక్కువగా ఉన్నాయని డీవైఎఫ్ఐ అసంతృప్తి**

**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. పోలీసు, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో కలిపి మొత్తం 2,050 పోస్టుల భర్తీకి రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఞ్రా=దీ) బుధవారం వేర్వేరుగా నోటిఫికేషన్లు విడుదల చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నియామక ప్రక్రియను చేపడుతున్నట్లు బోర్డు వెల్లడించింది.విడుదలైన నోటిఫికేషన్ల ప్రకారం, మొత్తం 378 సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై), 1,569 కానిస్టేబుల్, ఇతర అనుబంధ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎస్సై విభాగంలో సివిల్, ఏఆర్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగాలు ఉండగా, కానిస్టేబుల్ కేటగిరీలో సివిల్, ఏఆర్, ఫైర్‌మెన్, జైలు వార్డర్లు, కమ్యూనికేషన్స్, డ్రైవర్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో 43 సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేయనున్నారు.ఈ పోస్టులకు అభ్యర్థులు కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ తేదీలను త్వరలోనే ప్రత్యేకంగా ప్రకటిస్తామని రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. అభ్యర్థులు విద్యార్హతలు, వయోపరిమితి, సిలబస్ వంటి పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ంశ్రీజూతీఎ.ఖజూ.ప్త్రశీజ.ఱఅ ను సందర్శించాలని సూచించింది. ప్రాథమిక రాతపరీక్ష, శారీరక దారుఢ్య పరీక్షలు, తుది రాతపరీక్ష ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది.కాగా, ఈ నోటిఫికేషన్‌పై డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఢ్వీ×) అసంతృప్తి వ్యక్తం చేసింది. లక్షలాది మంది యువత ఎదురుచూస్తున్న కానిస్టేబుల్ పోస్టుల సంఖ్య చాలా తక్కువగా ఉందని విమర్శించింది. అధికారంలోకి రాకముందు యువతకు అండగా ఉంటామని, ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు తగినన్ని కానిస్టేబుల్ ఖాళీలు లేకుండా నోటిఫికేషన్ విడుదల చేయడం నిరాశాజనకమని డీవైఎఫ్ఐ నేతలు పేర్కొన్నారు. పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని వారు ప్రకటించారు.

# డీజే వాహనాలను అడ్డుకోవద్దన్న మంత్రి నారా లోకేశ్



**వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతులు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి**

**అనుమతులు ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని సందేశాలు వస్తున్నాయన్న లోకేశ్**

**ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని హోంమంత్రి, డీజీపీని కోరిన మంత్రి**

**నిమజ్జనం సందర్భంగా ఒక్క డీజే వాహనాన్ని కూడా సీజ్ చేయొద్దని పోలీసులకు సూచన**

**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

ఆంధ్రప్రదేశ్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించి డీజే వాహనాల అనుమతులపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉత్సవాల సందర్భంగా డీజే వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేయాలని ఆయన హోంమంత్రి అనిత, డీజీపీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేస్తున్న డీజే వాహనాలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదని పలువురు తన దృష్టికి తీసుకొచ్చారని లోకేశ్ తెలిపారు. ప్రజల నుంచి ఈ విషయంపై తనకు అనేక సందేశాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకునే ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ వెంటనే జోక్యం చేసుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డీజే వాహనాలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను సులభతరం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా క్లియరెన్సులు ఇవ్వాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా రాష్ట్రంలో ఒక్క డీజే వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేయకూడదని ఆయన స్పష్టంగా సూచించారు. ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా పండుగను జరుపుకునే వాతావరణం కల్పించాలని ఆయన పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు

# రాజకీయాల్లో హుందాతనానికి ప్రతీక నాని..

**గుండెపోటుతో మరణించిన ఆళ్ల నానికి మంత్రి లోకేశ్ నివాళి**

**రాజకీయాల్లో నాని హుందాగా వ్యవహరించారని కొనియాడిన లోకేశ్**

**వ్యక్తిగత విమర్శలకు తావివ్వకుండా సమస్యలపైనే పోరాడారన్న మంత్రి**

**నాని కుటుంబానికి ప్రభుత్వం, పార్టీ తరపున అండగా ఉంటామని హామీ**

**లోకేశ్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అంజలి**



**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

మాజీ ఉప ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ నేత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) మరణం పట్ల రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో హుందాతనానికి, రాజనీతికి ఆళ్ల నాని ప్రతీకగా నిలిచారని, ఆయన మరణంతో ఆంధ్రప్రదేశ్ ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని అన్నారు. ఏలూరులోని ఆళ్ల నాని నివాసానికి చేరుకున్న లోకేశ్, ఆయన పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ.. "ఆళ్ల నాని అన్న మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో నేను ఎమ్మెల్సీగా శాసనమండలిలో ఉన్నాను. సభలో ఎన్నో అంశాలపై వాడివేడిగా చర్చించేవాళ్ళం. కానీ, ఆయన ఏనాడూ వ్యక్తిగత దూషణలకు దిగలేదు. ప్రజా సమస్యలపై మాట్లాడటానికే సభ సమయాన్ని ఉపయోగించాలని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన. రాజకీయాల్లో హుందాతనం ఎలా ఉండాలో ఆచరణలో చూపించారు" అని లోకేశ్ గుర్తుచేసుకున్నారు.ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా వివిధ హోదాల్లో ఆళ్ల నాని రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని లోకేశ్ కొనియాడారు. "ముఖ్యంగా, ప్రపంచం గజగజలాడిన కోవిడ్ మహమ్మారి సమయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా నాని అందించిన సేవలు మరువలేనివి. ఎన్నో సవాళ్లు, ఒత్తిళ్లు ఎదురైనా వాటిని అధిగమించి, ప్రజల ప్రాణాలను కాపాడటానికి, నమ్ముకున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఆయన అహర్నిశలు శ్రమించారు" అని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీలో ఆళ్ల నాని చేరిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ.. "మీరు క్రమశిక్షణ అనే పాఠశాలకు చెందినవారు.

# పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు: జగన్ పై అనిత ఫైర్

**డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అనిత మండిపాటు**

**డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత బురద చల్లుతున్నారని ఆగ్రహం**

**వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని వ్యాఖ్య**



**అమరావతి,సామాన్యుడి అస్త్రం**

ఏపీలో డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయి ఏడాది గడిచిన తర్వాత, కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అనిత మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని, అసలు వాస్తవాలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.మరోవైపు, ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైసీపీ ఈ రాద్ధాంతం చేస్తోందని అప్పసాని రాజేశ్ ఆరోపించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వేసిన 320 కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

# కేసీఆర్ కుటుంబ భూములపై విచారణ జరపాలి




**కేసీఆర్ కుటుంబానికి చెందిన భూములపై విచారణ జరపాలని మహేశ్ గౌడ్ డిమాండ్**
**2009లో భూమిలేని కేసీఆర్‌కు ఇప్పుడు వందల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్న**
**అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తులకు, వాస్తవానికి పొంతన లేదని ఆరోపణ**
**బీఆర్ఎస్ నేతల భాష, ప్రవర్తనపై తీవ్ర విమర్శలు**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ ఆస్తులపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబానికి అంతటి భారీ స్థాయిలో భూములు ఎక్కడి నుంచి వచ్చాయో తేల్చేందుకు సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ కుటుంబానికి చెందిన భూముల వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే బహిర్గతం చేశారని మహేశ్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం, 2009లో కేసీఆర్‌కు ఎలాంటి భూమి లేదని, 2014 నాటికి 35 ఎకరాలు ఉండగా, 2018 నాటికి ఆ విస్తీర్ణం మరింత పెరిగిందని తెలిపారు. 2023 నాటికి కేసీఆర్ పేరిట 53 ఎకరాలు ఉండగా, కేటీఆర్ మరో 67 ఎకరాలు కొనుగోలు చేశారని వివరించారు. మొత్తంగా 2023 నాటికే ఆ కుటుంబం పేరిట 123 ఎకరాలు భూమి ఉందని పేర్కొన్నారు. అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తులకు, వాస్తవాలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. భూములకు సంబంధించిన "22ఏ" వివాదంపై కూడా ప్రస్తుతం విచారణ జరుగుతోందని వెల్లడించారు.ఇదే క్రమంలో బీఆర్ఎస్ నేతల తీరుపై ఆయన నిప్పులు చెరిగారు. స్పీకర్ తల్లిని ఉద్దేశించి వారు వాడిన అనుచిత భాషను, పోలీసుల పట్ల వారి ప్రవర్తనను తీవ్రంగా తప్పుపట్టారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేశారన్న ఆరోపణలను ఆయన ఖండించారు. వీడియోలను పరిశీలిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉద్దేశపూర్వకంగా దూకుడుగా వ్యవహరించినట్లు స్పష్టమవుతోందన్నారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..



**కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు**
**సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా**
**సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ**
**అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు.ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు.కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.




# హైదరాబాద్‌కు 'హార్వర్డ్' విద్య

**డిసెంబర్ నుంచి ఎగ్జిక్యూటివ్ కోర్సులు**
**ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ హబ్**
**విదేశీ వర్సిటీలతో భాగస్వామ్యాలు**
**కే బిజినెస్ స్కూళ్ల ప్రతినిధుల భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**



ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీకి చెందిన ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులు హైదరాబాద్‌లో డిసెంబర్ నుంచి అందుబాటులోకి రానున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఔత్సాహికులు, వృత్తి నిపుణులకు ఈ కోర్సులను అందించనున్నట్లు తెలిపారు. గురు వారం ఎంసీఆర్‌హెచ్ ఆర్డీలో కే బిజినెస్ స్కూళ్ల ప్రతినిధులతో సీఎం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కే బిజినెస్ స్కూళ్ల డీన్లు, ఉన్నతస్థాయి అధికారులతో చర్చించారు.కే విశ్వ విద్యాలయాల అవసరాలకు తగ్గట్టు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. ఎంఐటీ, పర్డ్యూ వంటి పలు ఐవీ లీగ్ యూనివర్సి టీలు హైదరాబాద్‌లో ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. కే బిజినెస్ స్కూల్స్ తెలంగాణ లో ఏర్పాటైతే ప్రపంచ స్థాయి కార్పొరేట్ వ్యాపార సం స్థలు రాష్ట్రం వైపు చూస్తాయన్నారు. అదే సమయంలో రాష్ట్ర విద్యార్థులు, అధ్యాపకులకు.. అంతర్జాతీయ సంస్థ లు, అంతర్జాతీయ అనుభవం, ప్రపంచ స్థాయి అవకాశాలు అందుబాటులో వస్తాయన్నారు. హార్వర్డ్, ఎంఐటీ, యూకే, వర్జీనియా టెక్, నార్త్‌ఈస్టర్న్ వంటి ప్రముఖ అం తర్జాతీయ విశ్వవిద్యాలయాలతో ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం లు, డ్యూయల్ డిగ్రీ కోర్సులు, అధ్యాపకుల శిక్షణ, పరిశోధన వంటి రంగాల్లో భాగస్వాములం కావచ్చన్నారు.

**గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఫ్యూచర్ సిటీ**

యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందించేందుకు భారత్ ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతినిధులకు వివరించారు. ఫ్యూచర్ సిటీని దేశంలోనే మొట్టమొదటి నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నామనారు. ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుతో భావితరా లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. డిసెంబర్ లో అక్కడ నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కే బిజినెస్ బృందానికి ఆహ్వా నం పలికారు.దావోస్ లో నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తరహాలో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. 2047 నాటికి తెలంగా ణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2034 నాటికి ఒక టిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు సీఎం వివరించారు.

# తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల తేదీలు ఇవే!




**తెలంగాణలో ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్షల తేదీలు విడుదల**
**నవంబర్ 29న ఎస్ఐ, డిసెంబర్ 20న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష**
**మొత్తం 7,437 పోస్టులకు 5.77 లక్షలకు పైగా దరఖాస్తులు**
**ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌కు సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగింపు**
**పాత ప్రశ్నపత్రాలు, సిలబస్‌పై దృష్టి పెట్టాలని అభ్యర్థులకు సూచన**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగులకు కీలకమైన ప్రకటన వెలువడింది. ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రాథమిక రాత పరీక్ష (ప్రిలిమినరీ) తేదీలను తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (ట్యూ=దీ) ఖరారు చేసింది. ఈ వివరాలను టీఎస్ఎల్ పీఆర్బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.షెడ్యూల్ ప్రకారం, ఎస్ఐ (ా×) పోస్టులకు 2026 నవంబర్ 2న, కానిస్టేబుల్ పోస్టులకు 2026 డిసెంబర్ 20న ప్రిలిమినరీ రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ట్రాఖీ), అగ్నిమాపక, జైళ్ల శాఖల పరిధిలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

**పోస్టులకు భారీ స్పందన**

ఈ ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 16 వరకు కేవలం 28 రోజుల వ్యవధిలో మొత్తం 5,77,064 దరఖాస్తులు అందినట్లు బోర్డు వెల్లడించింది. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. సగటున ఒక్కో అభ్యర్థి 1.34 పోస్టులకు దరఖాస్తు చేసినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దరఖాస్తుదారుల్లో 74.66 శాతం పురుషులు, 25.33 శాతం మహిళలు ఉన్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీ అభ్యర్థులు 49.19 శాతం, ఎస్సీ/ఎస్టీలు 43.60 శాతం, ఓసీలు 7.20 శాతం చొప్పున ఉన్నారు.

**పరీక్షల నిర్వహణ, ఇతర వివరాలు**

పరీక్షల నిర్వహణకు బోర్డు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షను పాత 10 జిల్లాల కేంద్రాల్లో, కానిస్టేబుల్ పరీక్షను 15 నుంచి 18 ప్రాంతాల్లో నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దరఖాస్తు సమయంలో ఆధార్ ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను 97.4 శాతం మంది పూర్తి చేశారని, సాంకేతిక కారణాల వల్ల పూర్తి చేయలేకపోయిన మిగిలిన వారికి సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగించినట్లు ఛైర్మన్ తెలిపారు. అభ్యర్థులు గత ప్రశ్నపత్రాలు, సిలబస్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. తాజా సమాచారం కోసం అభ్యర్థులు ఎప్పటికప్పుడు అధికారిక వెబ్‌సైట్‌ను తనిఖీ చేయాలని బోర్డు కోరింది.

## విజయవంతమైన 'వన్‌వే' విధానం..

# కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు రద్దు!

**'వన్ వే' తో చిక్కుల్లేకుండా సాగుతున్న ట్రాఫిక్**
**ఈ విధానం విజయవంతం కావడంతో మారిన ప్రభుత్వ ఆలోచన**
**పంజాగుట్ట నుంచి చెక్‌పోస్ట్ వరకు 6 వరుసల ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదన**
**కొత్త ప్లాన్‌తో ప్రభుత్వానికి రూ.1000 కోట్లకు పైగా ఆదా**
**భూసేకరణ, నిర్మాణ వ్యయం తగ్గించడమే లక్ష్యం**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రతిపాదించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళిక మారింది. ఇటీవల ప్రవేశపెట్టిన 'వన్‌వే' విధానం ట్రాఫిక్ సమస్యను



చాలావరకు పరిష్కరించడంతో, రూ.1090 కోట్ల విలువైన బహుళ ప్రాజెక్టులను రద్దు చేయాలని అధికారులు భావిస్తున్నారు. వాటి స్థానంలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు.గతంలో కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ఏడు జంక్షన్ల వద్ద సిగ్నళ్ల కారణంగా వాహనదారులు నిమిషాల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. అయితే, నిర్మాణ పనుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన వన్‌వే విధానం ఊహించని ఫలితాలనిచ్చింది. ప్రస్తుతం వాహనాలు ఎక్కడా ఆగకుండా సాఫీగా ప్రయాణిస్తున్నాయి. దీంతో, వేల కోట్లు ఖర్చు చేసి బహుళ ప్రాజెక్టులు చేపట్టడం అనవసరమని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు.కొత్త ప్రణాళిక ప్రకారం, పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవునా ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీనివల్ల ఐటీ కారిడార్ నుంచి పంజాగుట్ట, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనదారులు సిగ్నల్ చిక్కులు లేకుండా నేరుగా ప్రయాణించవచ్చు. ఈ కొత్త ప్రతిపాదనతో ప్రభుత్వానికి భూసేకరణ, నిర్మాణ వ్యయం రూపంలో రూ.1000 కోట్లకు పైగా ఆదా కానుంది. పాత ప్లాన్ ప్రకారం 237 ఆస్తులను సేకరించాల్సి ఉండగా, కొత్త కారిడార్‌తో ఆ భారం గణనీయంగా తగ్గనుంది.ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఇప్పటికే పనులు మొదలుపెట్టిన చోట్ల వాటిని నిలిపివేసి, రోడ్లను పునరుద్ధరించనున్నారు. ఈ నూతన ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనపై ప్రభుత్వం నుంచి తుది ఆమోదం లభించాల్సి ఉంది.

## గణేశ్ నిమజ్జనం: హైదరాబాద్‌లో
# పోలీసుల కవాతు.. రంగంలోకి ఆర్ఏఎఫ్



**హైదరాబాద్‌లో సెప్టెంబరు 25న గణేశ్ నిమజ్జనం**
**నగరంలో పోలీసులు, ఆర్ఏఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**
**గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో పటిష్ఠ భద్రతా చర్యలు**
**గోషామహల్, బేగంబజార్ పరిధిలోని సున్నిత ప్రాంతాల్లో కవాతు**
**నిమజ్జనం రోజు 20,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు**
**నిబంధనలు పాటించాలని ఉత్సవ కమిటీలకు పోలీసుల సూచన**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాలు, సెప్టెంబర్ 25న జరగనున్న విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో నగర పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సిబ్బందితో కలిసి గురువారం నగరంలోని పలు సున్నితమైన ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతిభద్రతలను కాపాడటం, మత సామరస్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కవాతు చేపట్టారు.గోల్కొండ జోన్ డీసీపీ జె. రాఘవేందర్ రెడ్డి నేతృత్వంలో ఈ ఫ్లాగ్ మార్చ్ జరిగింది. గోషామహల్, బేగంబజార్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ కవాతు నిర్వహించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నుంచి మొదలైన ఈ ఫ్లాగ్ మార్చ్.. పటేల్ నగర్, దారుస్సలాం, ఘోడే కీ ఖబర్, జుమ్మేరాత్ బజార్ టీ-జంక్షన్ మీదుగా సాగింది. స్థానిక పోలీసులతో పాటు ఆర్ఏఎఫ్ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.పండుగ సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలకు భరోసా కల్పించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు, ఊరేగింపులో పాల్గొనేవారు పోలీసుల నిబంధనలు, సూచనలను కచ్చితంగా పాటించాలని గోషామహల్ ఇన్‌స్పెక్టర్ బి. శ్రవణ్ కుమార్ తెలిపారు. పోలీసులు సూచించిన మార్గాల్లో, నిర్దేశిత సమయంలోనే ఊరేగింపులు జరపాలని, ట్రాఫిక్‌కు లేదా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించవద్దని స్పష్టం చేశారు.గణేశ్ నిమజ్జనం రోజున హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 20,000 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కోసం మోహరించనున్నారు. ఇటీవల పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, జీహెచ్ఎంసీ, ఇతర శాఖల అధికారులతో కలిసి బాలాపూర్ నుంచి ట్యాంక్ బండ్ వరకు 19 కిలోమీటర్ల నిమజ్జన మార్గాన్ని తనిఖీ చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అమెరికాలో హైదరాబాద్ యువకుడి ఆకస్మిక మృతి




**నిద్రలోనే కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం**
**మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు సాయం కోరుతున్న కుటుంబం**
**విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు విజ్ఞప్తి**
**కుటుంబానికి అండగా నిలవాలని**

**న్యూయార్క్ కాన్సులేట్‌కు ఎంపీ లేఖ**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ హైదరాబాదీ యువకుడు అక్కడ ఆకస్మికంగా మృతి చెందాడు. నగరంలోని సంతోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ జాబేర్ హుస్సేన్ (27), అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రం లోవెల్ నగరంలో ఈ నెల 14న మృతి చెందాడు. జాబేర్ 2021లో సివిల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ కోసం అమెరికా వెళ్లాడు. కనెక్టికట్‌లో చదువు పూర్తి చేసి లోవెల్‌లో ఉద్యోగంలో చేరాడు. గత నెల ఆగస్టులోనే టెక్సాస్‌లో ఆయనకు వివాహం జరిగింది. సెప్టెంబర్ 14న ఉదయం తన తల్లితో ఫోన్‌లో మాట్లాడినప్పుడు జాబేర్ ఆరోగ్యంగానే ఉన్నాడని ఆయన తండ్రి జాకీర్ తెలిపారు. అయితే, అదే రోజు సాయంత్రం జాబేర్ నిద్రలోనే మరణించినట్లు ఆయన భార్య కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.జాబేర్ మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు ఆయన కుటుంబం ఇబ్బందులు పడుతోంది. ఈ క్రమంలో వారు మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ) అధికార ప్రతినిధి అమ్జెద్ ఉల్లా ఖాన్‌ను ఆశ్రయించారు. ఆయన ఈ విషయంపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు విజ్ఞప్తి చేశారు. అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ద్వారా మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, వీలైతే అయ్యే ఖర్చులను భరించాలని కోరారు.మరోవైపు, హైదరాబాద్ ఎంపీ సైతం ఈ విషయంపై స్పందించి, న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్‌కు లేఖ రాశారు. జాబేర్ అంత్యక్రియల కోసం మృతదేహాన్ని హైదరాబాద్‌కు పంపేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, జాబేర్ మృతికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన..
# ఐదు రోజుల పాటు దంచికొట్టనున్న వానలు!



**శనివారం నుంచి ఐదు రోజుల పాటు భారీ వర్షాలు**
**హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ**
**గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు**
**ఈ సీజన్‌లో రాష్ట్రంలో ఇప్పటికీ 19 శాతం వర్షపాత లోటు**
**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

తెలంగాణలో రుతుపవనాలు మళ్లీ చురుగ్గా మారాయి. రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శనివారం (19వ తేదీ) నుంచి వర్షాల తీవ్రత పెరగనుందని తెలిపింది. గురు, శుక్రవారాల్లో కూడా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో దాదాపు అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఐఎండీ హెచ్చరికల ప్రకారం.. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్-మల్కాజిగిరి, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి.రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం వరకు ఈదురుగాలులు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అధికారులు తెలిపారు. వాతావరణ నిపుణుడు టి.బాలాజీ సైతం తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా సెప్టెంబర్ 17, 18 తేదీల్లో రాత్రి, తెల్లవారుజామున తీవ్రమైన ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని అంచనా వేశారు. నగరంలో రాత్రిపూట మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ నైరుతి రుతుపవనాల సీజన్‌లో రాష్ట్రంలో వర్షపాతం లోటు కొనసాగుతోంది. ఇప్పటివరకు తెలంగాణలో సాధారణంగా 664.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 536.5 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. ఇది 19 శాతం లోటును సూచిస్తోంది. ముఖ్యంగా హనుమకొండ జిల్లాలో అత్యధికంగా 42 శాతం వర్షపాతం తక్కువగా నమోదైంది. హైదరాబాద్‌లోనూ సాధారణ వర్షపాతం 550.8 మి.మీ. కాగా, ఇప్పటికి 432 మి.మీ. మాత్రమే కురిసింది. రానున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## ముంబై వేడుకల్లో
# ట్రంప్ కుమార్తె..



**ముంబైలో జరిగిన గణేశ్ వేడుకల్లో పాల్గొన్న ట్రంప్ కుమార్తె టిఫానీ**
**పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ నివాసంలో జరిగిన ఉత్సవాలకు హాజరు**
**భారతీయ సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన టిఫానీ**
**"లవ్ ఇండియా" క్యాప్షన్‌తో సోషల్ మీడియాలో ఫొటోలు షేర్**
**ట్రంప్ రెండో భార్య మార్లా మాపుల్స్ కుమార్తె టిఫానీ**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ అరియానా ట్రంప్, ముంబైలో నిర్వహించిన గణేశ్ చతుర్థి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ నివాసంలో జరిగిన ఈ ఉత్సవాలకు ఆమె హాజరై సందడి చేశారు. ముఖ్యంగా ఈ వేడుకల్లో టిఫనీ భారతీయ సంప్రదాయ వస్త్రధారణలో మెరిసి అందరి దృష్టిని ఆకర్షించారు.ఈ కార్యక్రమం అనంతరం టిఫనీ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వేడుకలకు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. ఆ ఫొటోలకు 'లవ్ ఇండియా' అనే క్యాప్షన్‌ను జత చేయడం విశేషం. ప్రస్తుతం ఆమె షేర్ చేసిన ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.టిఫనీ ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ రెండో భార్య మార్లా మాపుల్స్ కుమార్తె. గతంలోనూ పలువురు అంతర్జాతీయ ప్రముఖులు అంబానీ కుటుంబం నిర్వహించే వేడుకలకు హాజరైన సంగతి తెలిసిందే. తాజాగా ఆ జాబితాలో టిఫనీ కూడా చేరారు.

# 30 నిమిషాల్లో 28 లడ్డూలు.. పోటీలో అదరగొట్టిన గుజరాత్ వాసి!



**గుజరాత్‌లో జరిగిన లడ్డూల పోటీలో అరుదైన ఫీట్**
**30 నిమిషాల్లో 28 లడ్డూలు తిన్న బల్వంతభాయ్ రఘ్వానీ**
**గ్రామీణ ఒలింపిక్స్‌లో భాగంగా ఈ పోటీ నిర్వహణ**
**వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచిన రఘ్వానీ**
**విజేతకు రూ.2,000 నగదు బహుమతి అందజేత**

**హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం**

గుజరాత్‌లో నిర్వహించిన ఒక ఆసక్తికర పోటీలో స్థానిక వ్యక్తి అసాధారణ ప్రతిభను చాటుకున్నాడు. సురేంద్రనగర్‌కు చెందిన బల్వంతభాయ్ రఘ్వానీ కేవలం 30 నిమిషాల వ్యవధిలో ఏకంగా 28 లడ్డూలను ఆరగించి విజేతగా నిలిచాడు. ఈ పోటీలో అతను వరుసగా రెండోసారి విజేతగా నిలవడం విశేషం.ప్రఖ్యాత తర్ణేతర్ జాతరలో భాగంగా నిర్వహించిన గ్రామీణ ఒలింపిక్స్‌లో ఈ లడ్డూలు తినే పోటీని ఏర్పాటు చేశారు. గుజరాత్ క్రీడలు, యువజన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్, జిల్లా శిక్షణా కేంద్రం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ పోటీలో 25 నుంచి 75 ఏళ్ల మధ్య వయసు గల 28 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీ ప్రారంభమైన తొలి 15 నిమిషాల్లోనే పలువురు సుమారు 15 లడ్డూలు తిని పోటీ నుంచి తప్పుకోగా, చివరకు ఐదుగురు మాత్రమే బరిలో నిలిచారు. పోటీ ఉత్కంఠభరితంగా సాగుతున్న కొద్దీ ప్రేక్షకుల ఉత్సాహం మిన్నంటింది. ఒక్కొక్కరు 22, 24, 26 లడ్డూల మైలురాయిని దాటుతుండగా ప్రేక్షకులు కేరింతలతో ప్రోత్సహించారు. అంతిమంగా బల్వంతభాయ్ రఘ్వానీ 28 లడ్డూలు తిని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. విజేతగా నిలిచిన అతనికి రూ. 2,000 నగదు బహుమతిని అందజేశారు.ఈ పోటీ సందర్భంగా ప్రేక్షకుల నుంచి లభించిన మద్దతు పోటీదారులలో మరింత ఆనందాన్ని నింపిందని జిల్లా కలెక్టర్ జి.హెచ్. సోలంకి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జాలావార్ ప్రాంతపు జానపద సంస్కృతిని ప్రతిబింబిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# బరువు తగ్గడానికి నడక, కార్డియో.. ఏది ఎంచుకోవాలి?

**బరువు తగ్గడానికి 10,000 అడుగుల నడక, 30 నిమిషాల కార్డియో మధ్య పోలిక**
**రోజంతా చేసే నడకతో ఎక్కువ క్యాలరీలు ఖర్చు, నియంత్రణలో ఆకలి కూడా**
**తక్కువ సమయంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కార్డియో వ్యాయామాలు ఉత్తమం**
**రెండింటినీ కలిపి చేసే హైబ్రిడ్ విధానమే ఉత్తమ ఫలితాలను ఇస్తుందంటున్న నిపుణులు**





ఫిట్‌నెస్ ప్రపంచంలో చాలామంది లక్ష్యం బరువు తగ్గడమే. దీనికోసం ఎన్నో రకాల డైట్లు, వ్యాయామ పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అయితే, వీటిలో అత్యంత ప్రాచుర్యం పొందినవి రెండు.. ఒకటి రోజూ 10,000 అడుగులు నడవడం, మరొకటి 30 నిమిషాల పాటు కార్డియో వ్యాయామం చేయడం. బరువు తగ్గాలనే లక్ష్యంతో ఉన్నవారు ఈ రెండింటిలో ఏది ఎంచుకోవాలనే విషయంలో తరచూ గందరగోళానికి గురవుతుంటారు. ఈ రెండు పద్ధతులు క్యాలరీలను బర్న్ చేసి, ఆరోగ్యాన్ని మెరుగుపరిచినప్పటికీ, వాటి పనితీరు, ఫలితాలు వేర్వేరుగా ఉంటాయి. మరి వీటిలో దేనివల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో, ఏది ఎంచుకుంటే మంచిదో వివరంగా చూద్దాం.

### 10,000 అడుగుల నడకతో ప్రయోజనాలు

రోజంతా చురుకుగా ఉండాలనే ఉద్దేశంతో 10,000 అడుగుల నడక అనే లక్ష్యం ప్రాచుర్యం పొందింది. ఇది తక్కువ శ్రమతో కూడిన వ్యాయామం. ఫిట్‌నెస్ ప్రయాణం కొత్తగా మొదలుపెట్టేవారికి, నెమ్మదిగా బరువు తగ్గాలనుకునేవారికి ఇది ఒక అద్భుతమైన మార్గం. 10,000 అడుగులు నడవడం ద్వారా ఒక వ్యక్తి బరువును బట్టి సుమారు 350 నుంచి 500 క్యాలరీలు ఖర్చవుతాయి. తీవ్రమైన వ్యాయామంలా కాకుండా, ఇది విపరీతమైన ఆకలిని లేదా అలసటను కలిగించదు. దీనివల్ల, వ్యాయామం తర్వాత ఎక్కువగా తినే ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా రోజంతా క్యాలరీలు ఖర్చు కావడానికి ఈ పద్ధతి సహాయపడుతుంది. తీవ్రమైన వ్యాయామం చేసినప్పుడు కలిగే అలసట కారణంగా మిగతా రోజంతా స్తబ్దుగా ఉండిపోయే ప్రమాదం నడకతో ఉండదు.

### 30 నిమిషాల కార్డియోతో లాభాలు

నిర్ణీత సమయంలో గుండె వేగాన్ని పెంచి, తక్కువ సమయంలో ఎక్కువ క్యాలరీలను బర్న్ చేయడానికి కార్డియో వ్యాయామాలు రూపొందించబడ్డాయి. సాధారణంగా 30 నిమిషాల కార్డియో సెషన్‌లో 150 నుంచి 250 క్యాలరీలు ఖర్చవుతాయి. క్యాలరీల ఖర్చు నడకతో పోలిస్తే తక్కువగా అనిపించినా, గుండె ఆరోగ్యానికి కార్డియో అత్యంత శ్రేష్ఠమైనది. ఇది గుండె, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా, హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ (హెచ్ఐఐటీ) వంటి కార్డియో వ్యాయామాలు 'ఆఫ్టర్‌బర్న్ ఎఫెక్ట్'ను కలిగిస్తాయి. అంటే.. వ్యాయామం ముగిసిన తర్వాత కూడా కొన్ని గంటల పాటు శరీరం క్యాలరీలను బర్న్ చేస్తూనే ఉంటుంది. కేవలం 30 నిమిషాల సమయం మాత్రమే ఉన్నవారికి ఇది ఎంతో ప్రయోజనకరం. అయితే, దీనివల్ల కలిగే తీవ్రమైన అలసట, ఆకలి కొన్నిసార్లు ప్రతికూలంగా మారవచ్చు.

### ఏది ఎంచుకోవాలి?.. నిపుణుల సూచన

బరువు తగ్గడానికి ఏ పద్ధతి ఉత్తమమనేది వ్యక్తిగత ఇష్టాలు, ఫిట్‌నెస్ స్థాయిలు, శారీరక పరిమితులపై ఆధారపడి ఉంటుంది. కొందరికి నడక సౌకర్యంగా, స్థిరంగా కొనసాగించేలా ఉంటే, మరికొందరికి కార్డియో ద్వారా వేగవంతమైన ఫలితాలు కనిపించవచ్చు. అయితే, నిపుణులు మాత్రం ఈ రెండింటినీ కలిపి అనుసరించే 'హైబ్రిడ్ విధానాన్ని' సూచిస్తున్నారురోజూ కనీసం 7,000 నుంచి 10,000 అడుగుల నడకను లక్ష్యంగా పెట్టుకోవడం ద్వారా రోజంతా క్యాలరీలు ఖర్చయ్యేలా చూసుకోవచ్చు. దీనికి అదనంగా, వారానికి 2-3 సార్లు 30 నిమిషాల కార్డియో సెషన్లను జోడించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఫిట్‌నెస్ స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఈ వ్యాయామ ప్రణాళికతో పాటు పోషకాలతో కూడిన సమతులాహారం తీసుకుంటే బరువు తగ్గాలనే లక్ష్యాన్ని ఆరోగ్యకరంగా, సమర్థవంతంగా చేరుకోవచ్చు అనేది నిపుణుల మాట.

# నిశ్శబ్దంగా ముంచుకొస్తున్న 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్'..
# భారత్‌లో 80 లక్షల మందికి ఏఎఫ్ ముప్పు



**గుండె లయ తప్పే ఏట్రియల్ ఫిబ్రిలేషన్ పై పెరుగుతున్న ఆందోళన**
**భారత్‌లో దాదాపు 80 లక్షల మంది బాధితులు**
**ఏఎఫ్ వల్ల పక్షవాతం వచ్చే ప్రమాదం ఐదు రెట్లు అధికం**
**రక్తాన్ని పలుచన చేసే మందులతో పక్షవాతాన్ని 70 శాతం నివారించే అవకాశం**
**జీవనశైలి మార్పులతో ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కు చెక్!**

గుండె వేగంగా కొట్టుకోవడం, ఛాతీలో దడ, లేదా కారణం లేకుండా ఆయాసం రావడం వంటి లక్షణాలను చాలామంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ, ఇవి 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్' (ఏఎఫ్) అనే తీవ్రమైన గుండె జబ్బుకు సంకేతాలు కావచ్చు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణమైన ఈ గుండె లయ రుగ్మత, నివారించగలిగే పక్షవాతానికి ఒక ప్రధాన కారణంగా మారుతోంది. గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ (జీబీడీ) అధ్యయనం ప్రకారం, భారతదేశంలో సుమారు 80 లక్షల మంది ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌తో జీవిస్తున్నారు. వృద్ధాప్యం, ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలు పెరగడంతో ఈ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ఏమిటీ ఏట్రియల్ ఫిబ్రిలేషన్?

డ్యూక్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ క్రిస్టోఫర్ గ్రాంగెర్ ప్రకారం, గుండె పై గదుల్లో (ఏట్రియా) అసాధారణమైన ఎలక్ట్రికల్ సంకేతాలు ఏర్పడినప్పుడు ఏట్రియల్ ఫిబ్రిలేషన్ సంభవిస్తుంది. "దీనివల్ల గుండె పై గదులు ఒక క్రమపద్ధతిలో కాకుండా అస్తవ్యస్తంగా, వేగంగా కొట్టుకుంటాయి" అని ఆయన వివరించారు.కొంతమందిలో గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అయితే చాలా మందిలో ఇది 'సైలెంట్ ఏఎఫ్'గా ఉంటుంది. అంటే, ఎలాంటి లక్షణాలు బయటకు కనిపించవు. తీవ్రమైన సమస్యలు ఎదురయ్యే వరకు ఈ వ్యాధి ఉన్నట్టు కూడా తెలియదు. అసాధారణ గుండె లయను గుర్తించే స్మార్ట్‌వాచ్‌ల ద్వారా కూడా ఈ పరిస్థితిని ముందుగా పసిగట్టే అవకాశం ఉందని డాక్టర్ గ్రాంగెర్ తెలిపారు.

### ప్రధాన ప్రమాదం పక్షవాతమే

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల ఎదురయ్యే అతిపెద్ద ప్రమాదం పక్షవాతం. గుండె గదులు సరిగా సంకోచించనప్పుడు, రక్తం అక్కడే నిలిచిపోయి గడ్డకట్టే అవకాశం ఉంది. ఈ రక్తం గడ్డకట్టిన ముక్క మెదడుకు ప్రయాణించి రక్తనాళాలను అడ్డుకుంటే, ఇస్కీమిక్ స్ట్రోక్ (పక్షవాతం) వస్తుంది. ఏట్రియల్ ఫిబ్రిలేషన్ వల్ల పక్షవాతం వచ్చే ప్రమాదం ఐదు రెట్లు పెరుగుతుందని, ప్రతి ఐదు పక్షవాత కేసులలో ఒకటి దీనితో సంబంధం కలిగి ఉంటుందని డాక్టర్ గ్రాంగెర్ తెలిపారు. ఈ రకమైన స్ట్రోక్స్ చాలా తీవ్రంగా ఉండి, శాశ్వత అంగవైకల్యానికి దారితీస్తాయి.

### చికిత్స.. నివారణ

ఏఎఫ్ సంబంధిత పక్షవాతాన్ని నివారించడానికి యాంటీకాగ్యులెంట్లు (రక్తాన్ని పల్చబరిచే మందులు) అత్యంత ప్రభావవంతమైన మార్గం. "ఈ మందులు వాడటం ద్వారా ఏఎఫ్ వల్ల వచ్చే పక్షవాతాలలో 70 శాతం వరకు నివారించవచ్చు" అని డాక్టర్ గ్రాంగెర్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో గుండె లయను నియంత్రించే మందులు లేదా కాథెటర్ అబ్లేషన్ అనే ప్రక్రియ ద్వారా కూడా చికిత్స అందిస్తారు.వయసు, జన్యుపరమైన కారణాలు ప్రమాదాన్ని పెంచినప్పటికీ, జీవనశైలి మార్పుల ద్వారా దీనిని నివారించవచ్చు లేదా ఆలస్యం చేయవచ్చు. రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యకరమైన బరువును పాటించడం, క్రమం తప్పని వ్యాయామం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆల్కహాల్ పరిమితం చేయడం వంటివి చాలా ముఖ్యం. పక్షవాతం వచ్చిన తర్వాత చికిత్సకు అయ్యే భారీ ఖర్చుతో పోలిస్తే, ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌ను ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవడం ఎంతో మేలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఇంట్లో ఉండే 10,000 అడుగులు.. ఈ చిట్కాలతో చాలా సులభం!


రోజూ 10 వేల అడుగులు నడవాలని చాలామంది లక్ష్యంగా పెట్టుకుంటారు. ఇది గుండె ఆరోగ్యం మెరుగుపడటానికి, బరువు నియంత్రణకు, ఎముకలు బలంగా ఉండటానికి, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అయితే ఉద్యోగం, వర్షాలు, ఎండలు లేదా ఇతర కారణాల వల్ల బయటకు వెళ్లి నడవడం అందరికీ సాధ్యం కాదు. అలాంటి వారికి ఇంట్లోనే 10 వేల అడుగులు పూర్తి చేసే మార్గాలు కూడా ఉన్నాయి.సాధారణంగా మోస్తరు వేగంతో నడిస్తే 10 నిమిషాల్లో సుమారు వెయ్యి అడుగులు పడతాయి. అంటే రోజుకు 10 వేల అడుగులు పూర్తి చేయాలంటే దాదాపు 100 నిమిషాలు నడవడం అవసరం. అయితే ఒకేసారి చేయాల్సిన అవసరం లేదు. రోజంతా చిన్న చిన్న భాగాలుగా విభజించుకుంటే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చు. ఉదయం 20 నిమిషాలు, భోజనం తర్వాత మూడు సార్లు 10 నిమిషాల చొప్పున, ఫోన్‌లో మాట్లాడేటప్పుడు నడవడం, సాయంత్రం మరో 20 నిమిషాలు నడిస్తే 10 వేల అడుగులు పూర్తి చేయవచ్చుఒకేచోట నడవండి: టీవీ చూస్తూ, పాటలు వింటూ లేదా పాడ్‌కాస్ట్ వింటూ ఒకేచోట నడవొచ్చు. అప్పుడప్పుడు మోకాళ్లను పైకెత్తుతూ నడిస్తే మరింత వ్యాయామం చేసినట్లవుతుంది.ఫోన్‌లో మాట్లాడేటప్పుడు: ఫోన్ కాల్ వచ్చిన ప్రతిసారీ ఇంట్లోనే అటూ ఇటూ నడవండి. అరగంట మాట్లాడితే వేలాది అడుగులు సులభంగా పూర్తవుతాయి.మెట్లు ఎక్కండి: ఇంట్లో మెట్లు ఉంటే వాటిని ఉపయోగించుకోండి. మెట్లు ఎక్కడం, దిగడం వల్ల అడుగులు పెరగడంతో పాటు గుండె పనితీరు కూడా మెరుగుపడుతుంది.

# డెంగీపై భారత్‌కు తొలి వ్యాక్సిన్.. 'క్యూడెంగా'కు ఆమోదం!



వర్షాకాలం మొదలైతే డెంగీ భయం వెంటాడటం మనకు కొత్త కాదు. ఏటా వేలాది మంది ఆసుపత్రుల పాలవుతుంటారు. అలాంటి డెంగీ నియంత్రణలో భారత్ కీలక ముందడుగు వేసింది. దేశంలో తొలి డెంగీ వ్యాక్సిన్‌గా జపాన్‌కు చెందిన టకెడా కంపెనీ రూపొందించిన 'క్యూడెంగా'కు 'కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఆమోదం తెలిపింది. దీంతో డెంగీ నివారణలో భారత్‌కు మరో కీలక ఆయుధం అందుబాటులోకి రానుంది.భారత్‌లో గత రెండు దశాబ్దాలుగా డెంగీ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. పట్టణీకరణ, వాతావరణ మార్పులు, దోమల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు, జనాభా పెరుగుదల ఇందుకు ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో దాదాపు మూడో వంతు భారత్‌లోనే ఉంటాయని అంచనా. ముఖ్యంగా వర్షాకాలం, ఆ తర్వాతి నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై తీవ్ర ఒత్తిడి పడుతోంది.క్యూడెంగా (టీఏకే-003)ను జపాన్‌కు చెందిన ఔషధ సంస్థ టకెడా అభివృద్ధి చేసింది. ఇది లైవ్ అటెన్యుయేటెడ్ టెట్రావాలెంట్ వ్యాక్సిన్. అంటే డెంగీ వైరస్‌లోని నాలుగు రకాలైన డెన్‌వీ-1, డెన్‌వీ-2, డెన్‌వీ-3, డెన్‌వీ-4పై రోగనిరోధక శక్తిని పెంచేలా రూపొందించారు. ఈ వ్యాక్సిన్‌ను మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా ఇస్తారు. చర్మం కింద ఇంజెక్షన్ రూపంలో వేస్తారు. డెంగీ అధికంగా ఉన్న దేశాల్లో సమగ్ర నియంత్రణ వ్యూహంలో భాగంగా దీన్ని వినియోగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఇప్పటికే సూచించింది.ఈ వ్యాక్సిన్‌కు మరో ప్రత్యేకత కూడా ఉంది. గతంలో అందుబాటులో ఉన్న డెంగ్‌వాక్సియా వ్యాక్సిన్ తీసుకునే ముందు వ్యక్తికి ఇప్పటికే డెంగీ సోకిందో లేదో రక్త పరీక్ష చేయాల్సి వచ్చేది. అలాంటి అవసరం క్యూడెంగాకు లేదు. డెంగీ వచ్చినా, రాకపోయినా ఈ వ్యాక్సిన్ ఇవ్వొచ్చు. దీంతో సామూహిక టీకా కార్యక్రమాలను సులభంగా నిర్వహించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్, బ్రిటన్, బ్రెజిల్, ఇండోనేషియా, అర్జెంటీనా సహా 40కిపైగా దేశాల్లో ఈ వ్యాక్సిన్‌కు అనుమతులు లభించాయి. ఇప్పుడు ఆ జాబితాలో భారత్ కూడా చేరింది.క్యూడెంగా ప్రభావంపై నిర్వహించిన ట్రైడ్స్ ఫేజ్-3 క్లినికల్ అధ్యయనంలో 20 వేల మందికిపైగా పిల్లలు, యువత పాల్గొన్నారు. సుమారు నాలుగున్నరేళ్ల పరిశీలనలో ఆసుపత్రిలో చేరే పరిస్థితిని 84 శాతం వరకు తగ్గించినట్లు గుర్తించారు. ప్రయోగశాల పరీక్షల్లో నిర్ధారిత డెంగీ కేసులపై దాదాపు 61 శాతం రక్షణ కల్పించినట్లు వెల్లడైంది. గతంలో సోకిన వారికైనా, సోకని వారికైనా తీవ్రమైన డెంగీ ప్రమాదాన్ని తగ్గించడంలో మంచి ఫలితాలు కనిపించాయి. వైరస్ రకాన్ని బట్టి ప్రభావంలో కొంత తేడా ఉన్నప్పటికీ మొత్తం ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.భారత్‌లో ఈ వ్యాక్సిన్ ధరను ఇంకా ప్రకటించలేదు. అయితే హైదరాబాద్‌కు చెందిన 'బయోలాజికల్-ఈ'తో టకెడా ఇప్పటికే ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి ఐదు కోట్ల డోసులు తయారు చేసే సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయంగా తయారీ ప్రారంభమైతే ధరలు తగ్గే అవకాశముందని భావిస్తున్నారు. మొదట ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుబాటులోకి వస్తుందా, లేక ప్రభుత్వ టీకా కార్యక్రమంలో చేర్చుతారా అన్న విషయంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ప్రతి 10 మంది భారతీయుల్లో 9 మందికి కొలెస్ట్రాల్ సమస్య..




భారతీయుల ఆరోగ్యంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-ఇండియా డయాబెటిస్ (ఐసీఎంఆర్-×చీణ×ూదీ) నిర్వహించిన జాతీయ స్థాయి అధ్యయనంలో అత్యంత ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశంలో ప్రతి 10 మంది వయోజనుల్లో దాదాపు 9 మంది (87.3 శాతం) ఏదో ఒక రకమైన 'డైస్లిపిడెమియా'తో బాధపడుతున్నారని ఈ సర్వే తేల్చింది. డైస్లిపిడెమియా అంటే రక్తంలో కొవ్వుల (లిపిడ్స్) నిష్పత్తి అసాధారణంగా ఉండటం. సాధారణ భాషలో చెప్పాలంటే.. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) లేదా ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉండటం, మంచి కొలెస్ట్రాల్ ( హెచ్‌డీఎల్) తక్కువగా ఉండటం. ఇది గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతుంది.ప్రఖ్యాత 'జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీ'లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం దేశవ్యాప్తంగా 23,665 మంది నుంచి శాంపిల్స్ సేకరించి విశ్లేషించారు. ఈ సర్వే ఫలితాలు కొలెస్ట్రాల్ సమస్య అనేది కొద్దిమందికి మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశవ్యాప్తంగా సర్వసాధారణ ఆరోగ్య సమస్యగా మారిపోయిందని స్పష్టం చేశాయి.

### పట్టణం, పల్లె తేడా లేదు.. మహిళల్లోనే ఎక్కువ

ఈ అధ్యయనంలో మరికొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. కొలెస్ట్రాల్ సమస్య కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం కాలేదు. పట్టణాల్లో 89 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతుంటే, గ్రామీణ ప్రాంతాల్లోనూ 86.5 శాతం మంది దీని బారిన పడ్డారు. అంటే, జీవనశైలితో సంబంధం లేకుండా ఈ ముప్పు విస్తరిస్తోందని అర్థమవుతోంది. ఇక లింగాల వారీగా చూస్తే, పురుషుల (83.5 శాతం) కంటే మహిళల్లోనే (91.1 శాతం) ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. భారతీయుల్లో అత్యంత సాధారణంగా కనిపించే సమస్య మంచి కొలెస్ట్రాల్ ( హెచ్‌డీఎల్-సీ) తక్కువగా ఉండటమేనని, జనాభాలో 66.8 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని నివేదిక పేర్కొంది.

# ఇంకా పాతకాలపు ఆలోచనలేనా?!

హైదరాబాద్ పాతబస్తీ బోనాల వేడు కల్లో పాల్గొన్నందుకు ఎదురైన సోషల్ మీడియా ట్రోలింగ్స్‌పై యువ కథానాయిక ఫరియా అబ్దుల్లా (తాజాగా మరో సారి స్పందించింది. ముస్లిం అమ్మాయి అయ్యి ఉండి హిందూ పండుగలో బోనం ఎత్తడంపై కొందరు నెటిజన్లు చేసిన విమర్శలపై ఆమె తన తాజా చిత్రం 'సిగ్మా' ( ప్రెస్‌మీట్‌లో గట్టి కౌంటర్ ఇచ్చారు. బోనాల వివాదం, ట్రోలింగ్స్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చాలా పరిణతితో బదులిచ్చింది ఫరియా. "మనం ప్రస్తుతం 2026వ సంవత్స రంలో జీవిస్తున్నాంఇంత ఆధునిక కాలంలో ఉంటూ ప్రజలు ఇంకా పాతకాలపు సంకుచిత ఆలోచనలతోనే ఉండటం ఆశ్చర్యంగా ఉంది. సోషల్ మీడియాలో రకరకాల మనుషులు.. ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. నా పోస్టులపై వచ్చే పాజిటివ్ రెస్పాన్స్‌నే పరిగణన లోకి తీసు కుంటా" అన్నది. గతంలోనూ ఈ విషయంపై ఎమోషనల్ వీడియో షేర్ చేసిన ఫరియా, 'ప్రతి జీవిలో దేవుడిని చూడడమే అసలైన భక్తి. ద్వేషాన్ని పెంచుకుంటూ దేవుడిని వెతికితే మీరు తప్పుడు మార్గంలో ఉన్నట్టే.దేవుడు అంతటా విస్తరించి ఉండే ఒక దివ్యమైన వెలుగు' అంటూ ఆధ్యాత్మికతకు మతాల హద్దులు ఉండకూడ దని బలంగా వ్యాఖ్యానిం చింది. గత నెలలో హైదరాబాద్ మీర్ ఆలం మండిలోని శ్రీ మహాకాళేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఫరియా సాంప్రదాయ దుస్తులు ధరించి, నెత్తిన బోనం ఎత్తుకుని, డప్పు దరువు లకు డ్యాన్స్ చేసింది. ఈ వీడి యోలు వైరల్ కావడంతో కొందరు ట్రోల్ చేశారు.




# ఏడ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి: ఉదయభాను



ఉదయభాను .. 30 ఏళ్ల క్రితమే యాంకర్ గా ఒక టీవీ షోలో గలగలమని మాట్లాడుతూ ఎంతో మంది హృదయాలను దోచుకున్నారు. ఆకర్షణీయమైన రూపంతో ఆకట్టుకునే ఉదయభానుకు అప్పట్లో ఎంతోమంది అభిమానులు ఉండేవారు. ఆ తరువాత ఒక వైపున ఈవెంట్స్ .. మరో వైపున సినిమాలు చేస్తూ ఆమె బిజీ అయ్యారు. రీసెంట్ గా 'పంచనామా' అనే వెబ్ సిరీస్ తో ఆమె నిర్మాతగా మారారు. అలాంటి ఉదయభాను తన గురించిన అనేక విషయాలను 'ఐ డ్రీమ్' వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. "నాకు నా ప్రొఫెషన్ అంటే చాలా ఇష్టం. అందువలన ఆ పనికి సంబంధించిన విషయాలను నేను సమస్యలుగా అనుకోను. నాకు సంబంధించిన వర్క్ విషయంలో నేను ఎప్పుడూ బద్ధకించలేదు .. ఎక్కడా ఆలస్యం చేయలేదు. కానీ నాకు డిసిప్లిన్ లేదనే పుకారు పుట్టించారు. అంతే కాదు ఒక ఈవెంట్ కి గానీ .. ఒక షోకి గాని నేను పెద్ద మొత్తంలో తీసుకుంటానని ప్రచారం చేస్తూ, అవకాశాలు నా వరకూ రాకుండా చేశారు. అలాంటివి విన్నప్పుడు నాకు చాలా బాధ కలుగుతుంది" అని అన్నారు.

# 'ఆయా షేర్' పాటతో లక్ష జడల అమ్మకం



నేచురల్ స్టార్ నాని తన తదుపరి చిత్రం 'ప్యారడైజ్' ప్రమోషన్‌లలో భాగంగా పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలోని 'ఆయా షేర్' పాట విడుదలైన తర్వాత తన హెయిర్‌స్టైల్‌కు విశేష స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఆ పాట చూసిన తర్వాత ఆన్‌లైన్‌లో ఏకంగా లక్షకు పైగా కృత్రిమ జడలు అమ్ముడయ్యాయని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సినిమా కోసం తాను శారీరకంగా ఎంతో శ్రమించానని, సిక్స్ ప్యాక్ సాధించడంతో పాటు జడలతో కూడిన విభిన్నమైన ఆహార్యంలో కనిపిస్తానని వివరించారు.'ప్యారడైజ్' కేవలం యాక్షన్ చిత్రం మాత్రమే కాదని, ఇందులో హృదయాన్ని హత్తుకునే బలమైన తల్లి-కొడుకు సెంటిమెంట్ కూడా ఉందని నాని స్పష్టం చేశారు. ఈ సినిమాలో సీనియర్ నటుడు మోహన్ బాబు ఒక అద్భుతమైన పాత్రను పోషించారని ఆయన ప్రశంసించారు.దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గురించి నాని ప్రస్తావిస్తూ, "దసరా చిత్రం సమయంలో ఉన్న పరిమిత అనుభవంతో కాకుండా, ఈసారి ఈ కథను అత్యంత స్పష్టతతో, పరిపూర్ణంగా తెరకెక్కించారు

# ఓటీటీకి తమిళ రొమాంటిక్ మూవీ!



వెండితెరపై 'శోభనం' నేపథ్యంలోని కథలకు .. కంటెంట్ కి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ తరహా కథలకు కామెడీ తోడైతే, ఆ సినిమాలు ఏ స్థాయిలో విజయాల దిశగా దూసుకుపోతాయనే సంగతి తెలిసిందే. అలాంటి ఒక నేపథ్యం చుట్టూ అల్లుకున్న కథతో, చాలాకాలం తరువాత ప్రేక్షకుల ముందుకు ఒక సినిమా వచ్చింది. ఆ సినిమాపేరే 'మొద రాత్రి'. రిషికాంత్ – అనిష్మా అనిల్ కుమార్ ప్రధానమైన పాత్రలను పోషించిన సినిమా ఇది. తమిళంలో చిన్న సినిమాలకు పెద్దవిజయాలను సాధించి పెట్టిన ఆర్టిస్టులలో రిషి కాంత్ – అనిష్మా అనిల్ కుమార్ పేర్లు తప్పకుండా కనిపిస్తాయి. వీరిద్దరూ జోడీగా దర్శకుడు రాజా కరుప్పస్వామి 'మొద రాత్రి' అనే సినిమాను రూపొందించాడు. భరత్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఆగస్టు 21వ తేదీన థియేటర్లకు వచ్చింది. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, రేపు ( సెప్టెంబర్ 18)న 'నెట్ ఫ్లిక్స్' ఫ్లాట్ ఫామ్ పైకి రానుంది.

# లైఫ్ స్కోర్‌కార్డు చెక్ చేస్తా..


టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తనదైన శైలిలో అభిమానులను మరోసారి ఆశ్చర్యపరిచారు. యమధర్మరాజు గెటప్‌లో గంభీరంగా కనిపిస్తున్న తన ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.తన ఫేస్‌బుక్ ఖాతాలో యముడి అవతారంలో ఉన్న ఫొటోను పంచుకున్న సెహ్వాగ్, దానికి తనదైన శైలిలో చమత్కారభరితమైన క్యాప్షన్‌ను జోడించాడు. "డెత్ ఓవర్లా? బ్యాటింగ్ కాదు, నేరుగా లైఫ్ స్కోర్‌కార్డును చెక్ చేయడానికి బయలుదేరాను" అని పేర్కొన్నాడు. క్రికెట్‌లో చివరి ఓవర్లను 'డెత్ ఓవర్లు'గా వ్యవహరిస్తాడు. ఈ పదాన్ని తన యముడి అవతారంతో ముడిపెడుతూ సెహ్వాగ్ చేసిన ఈ పోస్ట్ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.కాగా, ఈ హల్‌చల్ అంతా అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌లో ప్రసారం కానున్న 'రైజ్ అండ్ ఫాల్ సీజన్ 2' అనే రియాలిటీ షో ప్రమోషన్‌లో భాగమే. ఈ షోకు సెహ్వాగ్ హోస్ట్‌గా వ్యవహరించనున్నాడు. కార్యక్రమంపై ఆసక్తిని పెంచే క్రమంలో వీరూ ఇప్పటికే డాక్టర్, స్కూల్ టీచర్,



న్యూటన్ వంటి విభిన్న గెటప్‌లలోని ఫొటోలను పంచుకున్నాడు. అందులో భాగంగానే తాజాగా యముడి లుక్‌లో దర్శనమిచ్చాడు

# మనకు మనమే శత్రువులం..

సమాజంలో ఒకరి ఎదుగుదలను మరొకరు ప్రోత్సహించరని, మనకు మనమే శత్రువులమని ప్రముఖ నటి శోభిత ధూళిపాళ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌కు మద్దతు తెలుపుతూ ఆమె తన అభిప్రాయాలను పంచుకున్నారు. "ఒకరి ఎదుగుదలను మనవాళ్లే ప్రోత్సహించరు" అనే ఆ పోస్ట్‌కు బదులిస్తూ "100 శాతం వాస్తవం" అని ఆమె స్పందించారు.ఈ సందర్భంగా తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న అనుభవాలను శోభిత గుర్తుచేసుకున్నారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే ఎటువంటి భరోసా లేకుండా ముంబైకి వెళ్లానని, రిస్క్ తీసుకుని ముందడుగు వేశానని తెలిపారు. కొత్త



దారుల్లో ప్రయాణించే వారిని, పెద్ద కలలు కనే వారిని ఈ సమాజం పెద్దగా ప్రోత్సహించదని తాను గమనించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా, ఒక రంగంలోకి కొత్తగా అడుగుపెట్టేవారికి అప్పటికే అక్కడ స్థిరపడిన వారు అరుదుగా మద్దతు ఇస్తారని, అదే మహిళల విషయానికొస్తే సవాళ్లు మరింత ఎక్కువగా ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.అయితే, ఈ వ్యాఖ్యలు తాను కెరీర్ ప్రారంభించిన నాటి పరిస్థితులకు సంబంధించినవని, ఇప్పుడు పరిస్థితులు మారి ఉంటాయని ఆశిస్తున్నట్లు శోభిత స్పష్టం చేశారు. సమాజంలో ఒకరికొకరు మద్దతుగా నిలవాలని, ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా ఎదిగేందుకు అవసరమైన మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని ఆమె సూచించారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.